# రిటమికి యోగాలో మాధవి, సౌకేరా జాతీయస్థాయికి ఎంపిక.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన మాధవి, సౌకేరా, ఇద్దరూ జాతీయస్థాయి యోగాకు ఎంపికయ్యారని యోగ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్, రమేష్ లు తెలిపారు. పటాన్చెరులో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీలో ఉత్తమ ప్రదర్శన నిర్వహించిన రిటమిక్ యోగ విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైన వారిని తెలిపారు. జాతీయ స్థాయికి ఎప్పటికైనా వారిని వారి ఎంపికైనందుకు నరసింహారెడ్డి అంజిరెడ్డి నరసింహులు భాస్కర్ రవి తదితరులు అభినందనలు తెలియజేశారు. యోగా శిక్షణలో జాతీయస్థాయికి ఎంపిక కావడం సామాన్యమైన విషయం కాదని వారు తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరూ యోగ శిక్షణ కేంద్రంలో పాల్గొని యోగ నేర్చుకుని ఆరోగ్యంగా ఉండాలని వారు తెలిపారు. ఉత్తమ యోగ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా అనేది ఊరికే కాదని ఆరోగ్యంగా ఉండడానికి ఆరోగ్యవంతమైన విద్యార్థులకు మంచి అభ్యాసమని ఆయన తెలిపారు.

# సంగారెడ్డిలో మెరుపులతో కూడిన భారీ వర్షం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి పట్టణంలో ఉరుములు మెరుపులతో కూడినటువంటి భారీ వర్షం సోమవారం సాయంత్రం కురిసినది. ఒక గంటకు పైగా భారీ వర్షం కురవడంతో బూరెడ్పల్లి చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ప్రధాన రహదారి జలమయమైంది. కాలనీలోని రోడ్లన్నీ కూడా జలమయమయ్యాయి సోమవారం మార్కెట్లో కూరగాయలు విక్రయించేందుకు వచ్చిన రైతులు కొనేందుకు వచ్చినటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఇలాంటి వర్షం సాయంత్రం పూట పడడం మొదటి సారి అని సంగారెడ్డి ప్రజలు వాపోతున్నారు. ఇలాంటి అప్పుడు వర్షాలు ఎప్పుడు పడుతున్నాయో ఎప్పుడూ రావడం లేదో తెలువకపోవడం కాలానుగుణంగా మార్పులు రావడం అనేది ఏమిటో అర్థం కాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నటువంటి శాస్త్రవేత్తలు కూడా వర్షపాతం ఎండలు గాని వర్షం కానీ ఎప్పుడు వస్తుంది ఎప్పుడు పోతుంది అనేది తెలవకుండా పోవడం కాలం కూడా మార్పులని వారు తెలిపారు.

# జగ్గారెడ్డి కీలక ప్రకటన వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టి మాణిక్యం.... సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత కీలక నేత అయినటువంటి చేశారు వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయను అని ప్రకటించారు.. తన భార్య నిర్మలారెడ్డి లేదా తన అనుచరుడు ఆంజనేయులుతో పోటీ చేస్తానని తెలిపారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ తో చర్చిస్తామన్నారు టిఆర్ఎస్ నేతలు ఓటుకు రూపాయలు 2000 ఇచ్చి తనను ఓడించారని ఆరోపించారు. ఓడిన ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధికి నిధులు తెస్తున్నానని ఆయన తెలిపారు. సంగారెడ్డి నియోజకవర్గం లో ఏ పనికైనా సిద్ధంగా ఉంటానని ఆయన ప్రశంసించారు. ప్రతి మండలానికి సంగారెడ్డి నియోజకవర్గానికి అందరికీ మేలు చేసే విధంగా అన్ని నిధులు కేటాయిస్తామని ఆయన తెలిపారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ అందరికీ సోదర భావంతో మనస్ఫూర్తిగా పనిచేస్తున్నానని ఆయన తెలిపారు. నేను రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటానని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ ఎమ్మెల్యేగా మీరే పోటీ చేయాలని భావిస్తున్నారు తమ శాతం ముక్కైన సమస్యను ఇలా వరుస్తుందో చూడాలని ప్రజలు భావిస్తున్నారు.

# పంట కోతలు సురు తేలని విధివిధానాలు రైతులు తలనొప్పితో ఇబ్బందులు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. జిల్లాలో వరి ధాన్యం కోతలు సురువైన వంటలపై విధివిధానాలు ఏమి రావడం లేదని ప్రజలు తల పట్టుకుంటున్నారు. జిల్లాలో అధిక శాతం వరి పెట్టడం మూలంగా వరి కోతసురువైన విధి విధానం ఏం లేకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి అప్పుడు ప్రభుత్వం వారం రోజుల్లో కొంటామని 10 రోజుల్లో కొంటామని 15 రోజుల్లో బిల్లులు వేస్తామని చెప్పడమే కానీ చేసే పని లేదని వారు ఆపోతున్నారు. ఏది ఏమైనా వరి సాగులో పండించినటువంటి రైతులు నిరాశ చెపుతున్నారు పంట కూతకు వచ్చిన సమయంలో ఇంకా తేలని విధివిధానాలను ఏమని చెప్పాలని వారు ఆపోతున్నారు. ఇలాంటి అప్పుడు గవర్నమెంట్ రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని తగినట్టు వంటి విధివిధానాలను ఆదుకోవాలని తెలిపారు. సీసీఐ విధానం ఎలా ఉంటుంది రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు వస్తాయి పంట కూత షురూ అయినప్పటి నుంచి ఎప్పటికి డబ్బులు వస్తాయో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారు. అందుకని రైతులు. ఇకనైనా రైతు సంఘాలు రైతు వేదికలు అందరు కలిసి ప్రజా పాలన అని సంస్థ ఒకటి ఉంది కాబట్టి ప్రజలందరినీ కాపాడాలని పంట నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ప్రజా పాలన అనేది రైతులకు గాని వివిధ వ్యాపార సంస్థలకు గాని ప్రజల వద్దకు పాలన అనే విధానం పెట్టింది ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు మేలు చేసే విధానం ఉండాలని కీడు చేసే విధానం లేకుండా ఉండాలని రైతు సంఘం సోదరులు కోరుచున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్

**– వివిధ సమస్యలపై ప్రజల నుండి 35 దరఖాస్తుల స్వీకరణ**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. ఈసందర్భంగాకలెక్టర్.మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 35 దరఖాస్తులు.రైతు రుణమాఫీ-02, భూ సమస్యలు-15 పింఛన్లు-01, 2%దీఎఖ%-01,ఇతర సమస్యలు-16 ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో ముందు ఉండాలి మంత్రి దామోదర రాజనర్సింహ.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పల్లి గ్రామంలో అలైబాలై కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తన కుటుంబానికి ఆందోళన నేర్చుకోవడం ఇబ్బంది అని తెలిపారు త్వరలో నియోజకవర్గ మొత్తం పర్యటిస్తానని పార్టీ సీనియర్ నేతలు నాయకులు యువకులు కలుపుకొని ముందుకు వెళ్లాలని అద్దోలు యువకులు స్థానిక సంస్థల్లో ఎన్నికలలో పోటీ చేయాలని వారు ముందుండాలని ఆయన అలైబలై కార్యక్రమంలో తెలిపారు. ప్రతి ఎన్నికల్లో యువతనే ముందుండాలని ఆయన తెలిపారు ఎందుకంటే నాయకత్వం అనేది యువకుల్లో ముందుకు రావాలని యువకులు ప్రతి పనిలో రాజకీయాల్లో స్థానిక సంస్థల్లో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పదవుల్లో కూడా యువకులు ముందుండాలని ఆయన సూచించారు. ఇలాంటి అప్పుడు యోగులు ప్రతినిధిథం వహిస్తున్నటువంటి అందరూ అలైబలై కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి అలైబలై చేసుకుని సీనియర్ అయినటువంటి మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పిన మాటలను విని ముందుకు వెళ్లాలని నాయకులు ఇలాంటి అప్పుడు నవ యువకులు మంత్రులు కావాలి సర్పంచులు కావాలి ఎమ్మెల్యేలు కావాలి అని ఆయన సగర్వంగా చెప్పారు. ఈ ఆలయబలై కార్యక్రమంలో సీనియర్ నాయకులు అందరూ యువకులు నియోజకవర్గ మొత్తం ఇన్చార్జి యువకులందరూ పాల్గొన్నారు.



# 17 నా మహా ధర్నా చలో వరంగల్....

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా ఈనెల 17న వరంగల్ లో టి జి ఎన్ పి డి సి ఎల్, సిఎండి ఆఫీస్ ముందు రాష్ట్ర టీవీ ఏసి జేఏసీ నుండి మహాధర్నా చేపట్టడం జరుగుతుందని ఈ ధర్నా ముఖ్య ఉద్దేశం ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ కోరడం జరుగుతుందని దీనికి అనుగుణంగా మెదక్ జిల్లా నుండి ఆర్టిజన్ కార్మికులందరూ భారీ ఎత్తున మహా ధర్నాకు తరలి రావాలని కోరారు, మెదక్ జిల్లా టీవీ ఏసి జేఏసీ సోషల్ మీడియా కన్వీనర్ జిన్నా నాగరాజు పేరొన్నారు



# "సెక్యూరిటీ కార్మికునికి రావలసిన వేత్తనం ఇప్పించిన"

**– బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...**



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు "స్నైపర్స్ సెక్యూరిటీ కాంటాక్ట్" ఆర్.టి.సి ఎక్స్ రోడ్, పరిధిలోని సెక్యూరిటీ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా... సెక్యూరిటీ కార్మికుడు... కృష్ణారావు కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... సెక్యూరిటీ కృష్ణారావు కు రావలసిన "ఒక నెల పదిహేను రోజుల" వేత్తనం ఇవ్వాల్సి ఉండగా సెక్యూరిటీ కాంటాక్ట్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి సెక్యూరిటీ కృష్ణరావుని బెదిరించి పంపించేవాడు ఆ సెక్యూరిటీ కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రులు ద్వారా తెలుసుకొని,బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ కార్మికుడికి ఒక్క నెల పదిహేను రోజుల, వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ కృష్ణరావుకు రావాల్సిన వేత్తనం మొత్తం ఇప్పించడం జరిగింది... కృష్ణారావు మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ స్థాయి కోకో పోటీలలో ఎంపికైన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థిని వైష్ణవి




కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధి పద్మనగర్ ఫేస్ 2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోకో లో శిక్షణ తీసుకున్న వి వైష్ణవి నల్లగొండలో నిర్వహించిన కోకో సబ్ జూనియర్ లో విజయం సాధించింది. అదేవిధంగా 15 తారీకు నుండి 17వ తారీకు వరకు తమిళనాడులోని కోయంబత్తూర్ లో జరుగునున్న ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ నేషనల్ పోటీలలో హైదరాబాద్ కోకో టీం లో కూడా ఎంపికయింది. వైష్ణవి కి స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి, నల్లపాటి వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ కోమలాదేవి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోయంబత్తూర్ లో జరగనున్న ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ లో ఎన్నికైనందుకు మాకు ఎంతో గర్వకారంగా ఉందని చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, అదేవిధంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ ను కూడ అభినందిస్తున్నామని తెలిపారు.

# మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హైమావతి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) సోమవారం మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా నియమితులైన జె.హైమావతి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వారిని పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా తొర్రూరు సిడిపిఓగా దాదాపు 06 సంవత్సరాలుగా పనిచేసిన హైమావతిని పదోన్నతి కల్పించి మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా ప్రభుత్వం నియమించింది. బాధ్యతలు స్వీకరించిన. జిల్లా సంక్షేమ అధికారి హైమావతి మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతను పెంచుతుందని. జిల్లా సంక్షేమ శాఖను అభివృద్ధి పథంలో నడిచే విధంగా ప్రణాళిక బద్ధంగా సంబంధిత శాఖల.అధికారులు సమన్వయంతో పనిచేస్తామని ఆమె తెలిపారు.గతంలో జిల్లా సంక్షేమ అధికారిగా పనిచేసిన బ్రహ్మాజీ విధుల నుండి రిలీవై సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ వెళ్లడం జరిగింది.పదోన్నతిపై మెదక్ జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హైమావతిని జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీనే కార్యకర్తలకు అండగా ఉంటుంది

**– మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా. సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ రూ. 4,00,000/- విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు,యాదగిరి సతీమణి మార్గం లక్ష్మి లకు సోమవారం నాడు పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు.ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అంజ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యమ్ లావణ్య రెడ్డి. మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, రాజేశ్వర్ రావు, యువ నాయకులు వినయ్, అనిల్, హరీష్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# దసరా పండగ వేల అదనపు బస్సు లేక ప్రయాణికులకు తప్పని తిప్పలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వివిధ జిల్లాలకు వివిధ రాష్ట్రాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లవలసిన ప్రజలు ఇబ్బందిగా మారింది. ఎందుకంటే హైదరాబాదులో పనిచేసుకునే నిరుపేదలు గాని ఉద్యోగస్తులు గాని బస్సుల్లో వెళ్లాలంటే ఎంత ఇబ్బందికరంగా ఉందో ఎంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందో సోమవారం నిజస్వరూపంగా చూడమైనది. ఎందుకనగా ప్రజలు పల్లెటూర్లలకు వెళ్లి దసరా పండుగ చేసుకొని తిరుగు ప్రయాణంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ సిబ్బంది తగిన బస్సులు ఏస్తామని ఇదివరకు ఏ ఒక్క బస్సు కూడా వేయలేదని పలువురు ప్రయాణికులు తెలిపారు. ఏసినటువంటి ఒక రెండు మూడు బస్సులకు ఛార్జీలు పెంచి వివిధ రూపాల్లో వసూలు చేస్తున్నారని ప్రయాణికులు తెలిపారు. ఆర్టీసీ అంటేనే ప్రయాణికులకు ఇబ్బందికరమని అర్థం అవుతుందని ప్రయాణికులు తెలిపారు. ప్రతిరోజు చూస్తున్నటువంటి ఆర్టీసీ బస్సుల్లో ఆడవారు కొట్టుకోవడం మగవారు నిల్చుకోవడం ఎక్కడ కూడా కూర్చునే ఇబ్బంది లేకుండా ప్రయాణం చేయడం ఇబ్బందిగా మారిందని వారు వాపోయారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం ఆడవారికి ఉచిత ప్రయాణం పెట్టడం శాపంగా మారిందని ప్రయాణిస్తున్నటువంటి ప్రజలే సగర్భంగా తెలుపుచున్నారు. లక్ష రూపాయల జీతం ఉన్నటువంటి 25 వేల రూపాయల జీతం ఉన్నటువంటి ఆడవారు అందరూ బస్సులలో ఫ్రీగా వెళ్లడం వల్ల పల్లెటూర్లో ఉన్న వచ్చి ఆడవారికి ఇబ్బందికరంగా మారిందని వారు తెలిపారు. గవర్నమెంట్ ఉద్యోగస్తులకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. అదే వారి పిల్లలను గవర్నమెంట్ స్కూల్లో గాని గవర్నమెంట్ సంబంధించిన ఏ సంస్థల్లో పని చేయనీయరు వాళ్ళ పిల్లలు ప్రైవేట్ సంస్థల్లో చదువుకుంటారు వీళ్లేమో గవర్నమెంట్ బస్సులలో ప్రయాణం చేస్తారు ఇది ఎంతవరకు సమంజసమని ప్రయాణికులు ఆర్టీసీపై ఆర్టీసీ పై ఎదురుదాడికి దిగుతున్నారు. ఎందుకంటే ఉచితము అనగానే అందరూ వస్తారు పైసలు అనగానే ఎవరు రారు అలాంటప్పుడు ఉచిత బస్సు ప్రయాణం ఎందుకు ఇలాంటి ఇబ్బందులు ఎందుకని ప్రయాణికులు చాలామంది వ్యక్తం చేస్తున్నారు. దసరా సెలవులు ముగియకముందే ఇంత రద్దీ ఉంటే మరి వచ్చే దీపావళి గాని వచ్చే పండుగలకు ఇంకా ఎలా ఉంటుందో చూడవలసింది వెయిటింగ్ లో అని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

## ప్రజావాణి.కార్యక్రమంలోఫిర్యాదులు స్వీకరించిన

**– జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ..**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి . తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.



## తెలంగాణలో కొనసాగుతోన్న ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఏపీలో కొనసాగుతున్న తెలంగాణ కేడర్ అధికారులు..

తెలంగాణలో కొనసాగుతోన్న ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఏపీలో కొనసాగుతున్న తెలంగాణ కేడర్ అధికారులు.. తమ సొంత రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఇటీవల కేంద్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో.. ప్రస్తుతం జీహెచ్ఎంసీ కమిషనర్?గా కొనసాగుతోన్న ఆమ్రపాలితో పాటు మిగతా 10 మంది అధికారులకు డిపార్ట్?మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ సెంటర్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. ఐఏఎస్‌లు ట్విస్ట్ ఇచ్చారు. డీఓపీటీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆమ్రపాలి సహా నలుగురు ఐఏఎస్?లు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (%జూు%)ను ఆశ్రయించారు. ఐఏఎస్?లు ఆమ్రపాలి, వాకాటి కరుణ, సృజన, వాణి ప్రసాద్ వేర్వేరుగా క్యాట్?లో పిటిషన్లు దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలని డీఓపీటీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి.. తెలంగాణలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆమ్రపాలితో పాటు వాకాటి కరుణ, వాణి ప్రసాద్ క్యాట్?కు విజ్ఞప్తి చేశారు. ఇక.. తనను ఏపీలోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఐఏఎస్ సృజన కూడా క్యాట్?లో పిటిషన్ దాఖలు చేశారు. ఐఏఎస్?లు వేసిన పిటిషన్లపై రేపు (అక్టోబర్ 15న) క్యాట్ విచారణ చేపట్టనుంది. అయితే.. తమను తెలంగాణ కేడర్‌లోనే కొనసాగించాలంటూ 11 మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులు చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. 11 మంది అధికారులు వెంటనే సొంత రాష్ట్రంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే.. తనకు తెలంగాణ కేడర్ కావాలని ఆమ్రపాలి కేంద్రానికి విజ్ఞప్తి చేసుకున్న విషయం తెలిసిందే. ఆమె విజ్ఞప్తిపై సమీక్షించిన డీఓపీటీ.. తెలంగాణ కేడర్‌ను కేటాయించే ప్రసక్తే లేదంటూ తేల్చి చెబుతూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే క్రమంలోనే.. తెలంగాణ విద్యుత్ శాఖ కార్యదర్శి రొనాల్డ్ రోస్‌కు కూడా ఇవే ఆదేశాలు ఇచ్చింది. ఇదిలా ఉంటే.. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల జోక్యంతో కేంద్రాన్ని ఒప్పించేందుకు ఐఏఎస్‌లు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇదే విషయాన్ని తెలంగాణ సీఎస్ శాంతి కుమారికి కూడా స్పష్టం చేసినట్టు సమాచారం. ఈ క్రమంలో.. ఆమ్రపాలి కోసం సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగుతారా అన్న ఆసక్తికరమైన చర్చ తెరపైకి వచ్చింది. 2014 ఏపీ విభజన తర్వాత.. తెలంగాణ కేడర్ కావాలని కేంద్రాన్ని 11 మంది ఆలిండియా సర్వీసెస్ అధికారులు కేంద్రాన్ని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో ఆలిండియా సర్వీసెస్ అధికారుల మార్పులను చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. గడిచిన 10 సంవత్సరాలలో డీఓపీటీకి సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. డిప్యూటేషన్ మీద పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్?లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో పని చేస్తున్న 11 మంది ఐఏఎస్, ఐపీఎస్‌లు తక్షణమై రిలీవ్ అయి తమ కేడర్ రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# అక్రమాలకు పాల్పడుతున్న మీ సేవ నిర్వాహకుడి పై చర్యల తీసుకోవాలి...

**– రెవెన్యూ అధికారుల అండదండలతో రికార్డులు తారుమారు...**
**– జిల్లా కలెక్టర్ కి పిర్యాదు..**
**– పరిశీలించి చర్యలు తీసుకుంటాం..కలెక్టర్ రాహుల్ రాజ్....**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అధికారులను అడ్డుపెట్టుకుని మీ సేవ పేరుతో అక్రమ ఆస్తులను కుడపెట్టుకుంటూ అధికారులను చేతుల్లో పెట్టుకుని అక్రమాలకు పడుతున్న హనుమాన్ కామ్యునికేషిన్ పై చర్యలు తీసుకోవాలని అని రావెల్లి గ్రమానికి చేందిన గణేష్ సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశాడు. రాపల్లి గ్రామానికి చెందిన మన్న రాజు తండ్రి మిన్నె కిషన్ పోతరాజుపల్లి లో హనుమాన్ కమ్యూనికేషన్ ను అక్రమంగా తన పేరట మీ సేవ కేంద్రం నిర్వహిస్తున్నాడు. రావెల్లి శివారులో 438 సర్వే నెంబర్ లో అతనికి అతను వణానికి ఈ సర్వే నంబర్ లో ఎటువంటి భూమి లేకున్నా అక్రమంగా 8 గుంటల అసైన్డ్ భూమిని తూప్రాన్ రెవెన్యూ అధికారులు ఇన్చార్జి తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నాగరాజు తప్పుడు నివేదికల ప్రకారం మన్న రాజు తన పేరిట అక్రమంగా చేసుకొని పట్టా పాస్ బుక్ పొందాడు అని ఆరోపించారు.రావెల్లి శివారులో కానుకుంట కుంట అనేది సర్వే నెంబరు 346లో ఉండగా రెవెన్యూ అధికారులు సర్వేయర్. సహకారంతో వేరే నంబర్ లో కానుకుంట కుంట ఉన్నట్లు సర్వే మ్యాప్ ను మార్పు చేసి అక్రమానికి పాల్పడ్డారు అని అన్నారు .గ్రామ శివారులో 28 ఎకరాలు ఉన్న చెరువు శిఖం భూమిని తూప్రాన్ లో రెవెన్యూ అధికారుల సహకారంతో మత్స్య సహకార సంఘం నుంచి లబ్ది పొందేందుకు 65 ఎకరాలుగా పెంచి నిబంధనలకు నిరుద్ధంగా రికార్డ్ పెంచి మార్పు చేయడం జరిగింది అని తెలిపారు. భూ శివారులో సర్వే నెంబరు 445లో ప్రా సీతర్ రికార్డు ప్రకారం 30 గుంటలు మాత్రమే రికార్డులో ఉన్నది. కానీ ధరణిలో ఉన్న ఆప్షన్లను తనకు అనుకూలంగా మలుచుకొని 30 గుంటల భూమి 5 ఎకరాల 17 గుంటలుగా మార్చి వేశారు అని అన్నారు . ఈ 5 ఎకరాల 17 గుంటల సిలింగ్ భూమిని గ్రామానికి చెందిన పలువురు వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి పెట్టాగా మార్చి వారికి ఒకటి రెండెకరాల మేర పాస్ బుక్కులు ఇప్పించడం జరిగింది అన్నారు. వీటితోపాటు సర్వేనెంబర్ 144 లో 20 ఎకరాల 15 గుంటల విస్తీర్ణం ఉంది. ఇందులో ఎకరాల 23 గుంటలు పట్టా భూమి ఉండగా ఇందులో సీలింగ్ 11 ఎకరాల 32 గుంటల ఉంది. ఈ భూమిని తూప్రాన్ రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టా భూముల మార్చేందుకు తూప్రాన్ రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ అప్రూవల్ కోసం పంపించరూ .ఇలా మీసేవ పేరిట రెవెన్యూ అధికారులే తూప్రాన్ రేవెన్యూ అధికారులు దువ్వుటి తహసిల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నాగరాజు మరియు మరి కొంత మందితో కుమ్మక్కై చాలా అక్రమాలకు పాల్పడుతున్న పోతురాజు పల్లి హనుమాన్ కమ్యూనికేషన్ నిర్వాకుడు మన్న రాజు పై విచారణ చేపట్టి అందుకు సహకరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణి లో పిర్యాదు చేశారు.

# ఇండ్లపై వెలిసిన హైకోర్టు స్టే’ ఫ్లెక్సీలు..!

హైదరాబాద్ నగరంలో ప్రజలను హైడ్రా వణికిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడంటే.. కాస్త దూకుడు తగ్గించింది కానీ.. మరోసారి హైడ్రా బుల్డోజర్లు టాప్ గేర్ వేసే అవకాశాలున్నాయి. తుపాను వచ్చే ముందు ఏర్పడే నిశ్శబ్దంలా.. హైడ్రా సైలెంట్ అయ్యిందని.. ఏదో ఓ రోజు గట్టిగానే కూల్చివేతలుంటాయన్న వార్తలు.. ఇప్పుడు ఆయా ప్రాంతాల్లోని జనాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇదే క్రమంలో.. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు కూడా టెన్షన్ పడుతున్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా.. చాలా వరకు ఇండ్లను కూల్చేయాల్సి వస్తుందని.. ప్రభుత్వం పదే పదే చెప్తోంది. అయితే.. కూల్చేసిన ఇండ్ల యజమానులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వటంతో పాటు పరిహారం కూడా చెల్లిస్తామని రేవంత్ రెడ్డి సర్కార్ చెప్పినా సరే.. చాలా మంది బాధితులు తమ నివాసాలను కూల్చేందుకు ఒప్పుకోవట్లేదు. ఇప్పటికే సర్వే నిర్వహించి.. కొన్ని ఇండ్లను గుర్తించి వాటికి ఆర్బీ–ఎక్స్ మార్కును కూడా వేశారు. అందులో కొంత మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా కేటాయించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. చాలా మంది తమ నివాసాలను కూల్చేసేందుకు ససేమిరా అంటున్నారు. కూల్చివేతల విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయకపోవటంతో.. మూసీ బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. తమ ఇండ్లను కూల్చివేయకుండా స్టే ఇవ్వాలంటూ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలోనే.. పలువురు బాధితులకు హైకోర్టు స్టే కూడా ఇచ్చింది. దీంతో.. తమ ఇండ్లను కూల్చివేయొద్దని.. హైకోర్టు స్టే కూడా ఇచ్చిందంటూ తమ నివాసాలకు ఫ్లెక్సీలు పెట్టుకున్నారు ఆ ఇండ్ల యజమానులు. హైదరాబాద్ నగరంలోని చైతన్యపురి, ఫణిగిరి కాలనీ, సత్యానగర్, కొత్తపేటలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో.. చాలా ఇండ్లకు హైకోర్టు నుంచి తెచ్చుకున్న స్టేకు సంబంధించిన ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి. ఈ ఇల్లు పూర్తి రక్షణలో ఉందని.. అందుకు సంబంధించి హైకోర్టు ఆర్డర్‌కు సంబంధించిన రిట్ పిటిషన్ నెంబర్ కూడా ఫ్లెక్సీల్లో ముద్రించారు. ఫ్లెక్సీలైతే కొట్టుకుపోతాయనో.. ఎవరైనా తీసేస్తారనుకున్నారో.. ఏకంగా తమ ఇంటి గోడలకు పెయింట్‌తో రాసుకున్నారు. సుమారు 100 ఇండ్ల యజమానులు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నట్టు తెలుస్తోంది. మరి.. ఈ ఇండ్ల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నదన్న చర్చ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# టికెట్ ఛార్జీలు భారీగా పెంపు




బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో బస్సు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ విపరీతంగా పెంచిందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. పలువురు రాజకీయ నేతలు కూడా సోషల్ మీడియా వేదికగా.. ఆర్టీసీపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ వార్తలపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. టికెట్ ఛార్జీలు పెంచినట్టు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. జీవో ప్రకారం.. పండుగ కోసం నడుపుతున్న స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఛార్జీలను సంస్థ సవరించినట్లు స్పష్టం చేశారు. రెగ్యులర్ సర్వీస్‌ల టికెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు లేదని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా సజ్జనార్ క్లారిటీ ఇచ్చారు. “ప్రధాన పండుగులైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.50 వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్సుల్లో 25 శాతం మేర రద్దీ పెరిగింది. గతంతో పోల్చితే సంక్రాంతి, రాఖీ పౌర్ణమి, తదితర పండుగలకు బస్సుల్లో ప్రయాణాలు పెరిగాయి. ఆయా సమయాల్లో ఒకవైపే రద్దీ ఎక్కువగా ఉంటోంది. తిరుగు ప్రయాణంలో బస్సులన్నీ ఖాళీగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయా పండుగుల్లో నడిచే స్పెషల్ బస్సులకు ఛార్జీలను జీవో ప్రకారం సవరించడం జరుగుతోంది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 9 వేలకు పైగా బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతుంది. ఆ 500 స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఛార్జీల సవరణ ఉంటుంది. మిగతా 8500 రెగ్యులర్ సర్వీసుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. పండుగ సమయాల్లో రెగ్యులర్, స్పెషల్ సర్వీసుల్లో టికెట్ ధరల్లో తేడాలుండటం సాధారణం. ఉదాహరణకు ఒక ప్రయాణికుడు వెళ్లేటప్పుడు రెగ్యులర్ సర్వీసుల్లో ప్రయాణిస్తే సాధారణ టికెట్ ధరనే ఉంటుంది. తిరుగుప్రయాణంలో స్పెషల్ బస్సును వినియోగించుకుంటే జీవో ప్రకారం సవరణ ఛార్జీలుంటాయి. ప్రయాణికులకు సమాచార నిమిత్తం స్పెషల్ సర్వీసులకు బస్సు ముందు భాగంలో డిస్ ప్లే బోర్డులను సంస్థ ఏర్పాటు చేస్తుంది. అలాగే, ఆర్టీసీ సిబ్బంది కూడా స్పెషల్ బస్సుల్లో సవరించిన ఛార్జీలను టికెట్ జారీ సమయంలో ప్రయాణికుడికి తెలియజేయడం జరుగుతుంది. పండగ సమయాల్లో మాత్రమే జీవో ప్రకారం స్పెషల్ సర్వీసుల్లో టికెట్ ధరలను సవరించడం జరుగుతుందని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం మరోసారి స్పష్టం చేస్తుంది. సాధారణ రోజుల్లో యథావిధిగా సాధారణ టికెట్ ధరలే ఉంటాయి. స్పెషల్ సర్వీసులకు టికెట్ ధరలను సవరించడం సంస్థలో అనవాయితీగా వస్తోంది.” అంటూ సజ్జనార్ సుదీర్ఘ పోస్టు పెట్టారు.

# వైద్యుల మూకుమ్మడి రాజీనామాలకు రెడీ



**కోల్‌కతా:** ట్రైనీ జూనియర్ డాక్టర్‌పై హత్యాచార ఘటన వెస్ట్ బెంగాల్ అధికార పార్టీ టీఎంసీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. బాధితురాలి కుటుంబానికి మద్దతుగా ఆర్జీ కర్ ఆసుపత్రికి చెందిన పలువురు జూనియర్ డాక్టర్లు నిరాహార దీక్ష చేస్తున్నారు. వారిలో పలువురి పరిస్థితి విషమించింది. నిరాహార దీక్ష చేస్తున్న బాధితులకు మద్దతు తెలపడానికి 75 మంది వైద్యులు ముందుకొచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని వారు హెచ్చరించారు. కళ్యాణి జేఎన్ఎంకు చెందిన 75 మంది సీనియర్ వైద్య బృందం నిరసనకారులకు మద్దతు తెలిపింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యులకు సంఘీభావంగా రాజీనామా చేయడానికి తామంతా సిద్ధమేనని వైద్యులు తెలిపారు. అక్టోబర్ 14 నుండి విధుల్లో పాల్గొనవద్దని నిర్ణయించుకున్నట్లు పశ్చిమ బెంగాల్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్‌కు ఇమెయిల్ ద్వారా తెలియజేశారు. కోల్ కతా హత్యాచార ఘటన తమను మానసికంగా దెబ్బ తీసిందని.. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యుల ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తోందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడంపై వారు మండిపడుతున్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, ఘటనకు కారణమైన ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను వెంటనే తొలగించాలని, పని ప్రాంతాల్లో మహిళలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న అనేక మంది వైద్యులు ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి రాజీనామా లేఖలను సమర్పించారు. వైద్యుల సామూహిక రాజీనామాలు చెల్లవని, సర్వీస్ రూల్స్ ప్రకారం వ్యక్తిగతంగా సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టులో ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై ఓ కామాంధుడు హత్యాచారం చేసిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేశారు. సీఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో, 12 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేసి తమ నిరసనలను కొనసాగిస్తున్నారు.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం



**అహ్మదాబాద్:** ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో గోడ, మట్టి దిబ్బలు కూలాయి. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది కార్మికులు మరణించారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను బయటకు తీశారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కడి పట్టణం సమీపంలోని జసల్‌పూర్ గ్రామంలో స్టెయిన్‌లెస్ స్టీల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నాడు. శనివారం అక్కడ ట్యాంక్ నిర్మాణం కోసం 16 అడుగుల లోతు గొయ్యి తవ్వారు. అయితే పక్కన ఉన్న గోడ కూలడంతోపాటు మట్టి పెళ్లలు ఆ కూలీలపై పడ్డాయి. దీంతో కూలీలు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. రెండు గంటలపాటు సహాయక చర్యలు చేపట్టారు. తొమ్మిది మంది కూలీల మృతదేహాలను బయటకు తీశారు. గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. మృతులంతా 20 నుంచి 30 ఏళ్ల వయస్కులని, ఇద్దరు మహిళలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మరణించిన వారిలో ఎక్కువ మంది గుజరాత్‌లోని దాహొద్‌కు చెందినవారని, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు కూలీలు కూడా ఉన్నారని చెప్పారు. మరోవైపు గుజరాత్ సీఎంతోపాటు ప్రధాని మోదీ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ఇవ్వనున్నట్లు పీఎంవో కార్యాలయం పేర్కొంది.

# ఖాన్ హీరోల మధ్య సంధాన కర్త, ఖరీదైన జీవితం, లగ్జరీ కార్ల కలెక్షన్



**ముంబై:** ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య మహారాష్ట్రలో సంచలనం సృష్టించిన కొద్ది గంటలకే ఆయనను తామే హత్య చేసినట్టు లారెన్స్ బిష్ణోయ్ గ్రూప్ ప్రకటించింది. దీంతో బాబా సిద్ధిఖీ హత్యకు బాలీవుడ్‌తో ఆయనకు సత్సంబంధాలు ఉండటం ఒక కారణం కావచ్చా అనే కొత్త కోణం కూడా వెలుగుచూసింది. 67 ఏళ్ల సిద్ధిఖీ రాజకీయాల్లో ప్రముఖుడే కాకుండా బాలీవుడ్ సెలబ్రెటీస్‌తోనూ మంచి స్నేహసంబంధాలు సాగించేవారు. విలాసవంతమైన లైఫ్ స్టయిల్‌తో పాటు లగ్జరీ కార్లను సేకరించడంలోనూ ఆయన ముందుండే వారు. రూ.76 కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. మరిన్ని వివరాల్లోకి వెళ్తే.. సిద్ధికి ఏటా ఇచ్చే ఇఫ్తార్ విందుకు బాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులంతా పోటీపడి హాజరయ్యేవారు. సల్మాన్ ఖాన్, షారూక్ ఖాన్, సంజయ్ దత్ వంటి ప్రముఖులు ఈ ఆత్మీయ అతిథ్యంలో పాల్గొనేవారు. సల్మాన్ ఖాన్, షారూక్ ఖాన్ మధ్య అభిప్రాయ భేదాలు వచ్చినప్పుడల్లా ఆయన సంధాన కర్తగా వ్యవహరించి వారిని తిరిగి కలుపుతుండేవారు. ఇక సంపాదనపరంగా చూసినప్పుడు, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు రూ.76 కోట్ల విలువైన ఆస్తులున్నట్టు సిద్ధిఖీ ప్రకటించారు. 2004లో రూ.12 కోట్ల ఆస్తులుండగా, 2009లో అది రూ.25 కోట్లకు చేరింది. రూ.23.58 కోట్ల రుణాలు ఉన్నట్టు కూడా ఆయన డిక్లేర్ చేశారు. లగ్జరీ కార్లంటే బాగా మోజుపడేవారు. 2014లో రూ.31 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎ180 స్పోర్ట్ ఉండేది. ఆయన భార్యకు రూ.86.54 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎస్ క్లాస్ 350 ఎల్ ఉండేది. సిద్ధిఖీకి సొంతంగా బీఎండబ్ల్యూ సిరీస్, రోల్స్ రాయస్ ఫాంటమ్ కూడా ఉందంటారు. 2014లో సిద్ధిఖీ, ఆయన భార్యకు రూ.6 కోట్ల విలువైన జ్యూయెలరీ ఉంది. బాంద్రాలో రూ.4 కోట్ల విలువైన కమర్షియల్ ప్రాపర్టీ ఆయనకు ఉంది. అదనంగా మరో కోటి 91 లక్షల ఆస్తులున్నాయి. బాంద్రాలో భార్యాభర్తలకు రూ.3 కోట్ల 15 లక్షలు విలువచేసే రెసిడెన్షియర్ ప్రాపర్టీలు ఉన్నాయి. బాంద్రా, కలిన, శాంతాక్రుజ్ ఈస్ట్‌లో ఆయన భార్య పేరిట పలు ఆస్తులు కూడా ఉన్నాయి. ఇక సంపాదనపరంగా చూసినప్పుడు, 2014 ఎన్నికల అఫిడవిట్‌లో తనకు రూ.76 కోట్ల విలువైన ఆస్తులున్నట్టు సిద్ధిఖీ ప్రకటించారు. 2004లో రూ.12 కోట్ల ఆస్తులుండగా, 2009లో అది రూ.25 కోట్లకు చేరింది. రూ.23.58 కోట్ల రుణాలు ఉన్నట్టు కూడా ఆయన డిక్లేర్ చేశారు. లగ్జరీ కార్లంటే బాగా మోజుపడేవారు. 2014లో రూ.31 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎ180 స్పోర్ట్ ఉండేది. ఆయన భార్యకు రూ.86.54 లక్షలు విలువ చేసే మెర్సిడెస్ బెంచ్ ఎస్ క్లాస్ 350 ఎల్ ఉండేది. సిద్ధిఖీకి సొంతంగా బీఎండబ్ల్యూ సిరీస్, రోల్స్ రాయస్ ఫాంటమ్ కూడా ఉందంటారు. 2014లో సిద్ధిఖీ, ఆయన బార్యకు రూ.6 కోట్ల విలువైన జ్యూయెలరీ ఉంది. బాంద్రాలో రూ.4 కోట్ల విలువైన కమర్షియల్ ప్రాపర్టీ ఆయనకు ఉంది. అదనంగా మరో కోటి 91 లక్షల ఆస్తులున్నాయి. బాంద్రాలో భార్యాభర్తలకు రూ.3 కోట్ల 15 లక్షలు విలువచేసే రెసిడెన్షియర్ ప్రాపర్టీలు ఉన్నాయి. బాంద్రా, కలిన, శాంతాక్రుజ్ ఈస్ట్‌లో ఆయన భార్య పేరిట పలు ఆస్తులు కూడా ఉన్నాయి. బీహార్‌లో పుట్టిన సిద్ధికి చిన్నప్పుడే ముంబై వచ్చేశారు. సెయింటేన్స్ హైస్కూలులో పాఠశాల విద్య, ఎంఎంకే కాలేజీలో బీకామ్ డిగ్రీ చేసారు. అయితే కాలేజీ విద్యను ఆయన పూర్తి చేయలేదంటారు. 12వ తరగతి ప్యాస్ అయినట్టు ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారు. విద్యార్థి నేతగా కెరీర్ ప్రారంభించి మున్సిపల్ కార్పొరేటర్‌గా రెండుసార్లు పనిచేశారు. 1999లో తొలిసారిగా బాంద్రా నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. తిరిగి 2004, 2009లో కూడా ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి ఆశిష్ షెలార్ చేతిలో ఓడిపోయారు.

## సహారా ఎడారిలో నీరు



**న్యూఢిల్లీ :** సహారా ఎడారిలో నీటిమడుగులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతంలో ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో సందడి చేస్తున్నాయి. సహారా ఎడారి మొరాకో దేశంలో విస్తరించి ఉంది. ప్రస్తుతం ఈ ఎడారిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈత చెట్లు, నీటిమడుగుల మధ్య నీటిమడుగులు ఏర్పడ్డాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియా లో సందడి చేస్తున్నాయి. ఆగ్నేయ మొరాకో దేశంలో విస్తరించిన సహారా ఎడారిలో వర్షాలు కురుస్తాయి. అయితే గత సెప్టెంబర్ నెలలో ఈ ప్రాంతంలో కురవాల్సిన వర్షం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయింది. మొరాకో రాజధాని రబాత్ నగరానికి దక్షిణంగా 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న టాగో నైట్ గ్రామంలో గత 24 గంటల వ్యవధిలో 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.వర్షాలు విస్తారంగా కురవడంతో సహారా ఎడారి ప్రాంతం సముద్రం లాగా కనిపిస్తోంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో సందడి చేయడంతో పర్యాటకులు ఈ ప్రాంతానికి తరలివస్తున్నారు. ఈత చెట్లు, ఖర్జూర చెట్ల మధ్య ఏర్పడిన నీటి గుంతులను చూసి ఆశ్చర్యపోతున్నారు. " ఈ దృశ్యాలను మేము నమ్మలేకపోతున్నాం. సహారా ఎడారిలో ఈ స్థాయిలో వర్షాలకురుస్తున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది. గత 50 సంవత్సరాలలో మొదటిసారిగా ఇక్కడ వర్షపాతం నమోదయింది. ఇది మాకు సంభ్రమాశ్చర్యానికి గురిచేస్తోందని" మొరాకో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మెటీరియాలజీ హుస్సేన్ పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో దారుణమైన కరువు ఏర్పడింది. దీంతో రైతులు తమ పొలాలను మొత్తం బీడుగా ఉంచారు. అయితే ఇప్పుడు వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలను తిరిగి సాగు చేసుకుంటామని చెబుతున్నారు.. ఇక భారీ వర్షాలు కురవడం వల్ల అల్జీరియా ప్రాంతంలో 20 మందికి పైగా కన్నుమూశారు. వేలాది ఎకరాలలో ఖర్జూర తోటలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రభుత్వం వరద సహాయక చర్యలను చేపట్టింది. జాగోర ? టాటా మధ్య 50 సంవత్సరాలుగా ఎండిపోయిన ఇరిగి అనే సరస్సు రెండుగా నీటితో కనిపిస్తోంది. నాసా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలలో ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా కరువు తాండవం చేయడంతో.. చాలామంది విదేశాలకు వలస వెళ్లిపోయారు. కొంతమంది రైతులు భూములను అడ్డగోలు ధరలకు అమ్ముకున్నారు. తీరా ఇన్ని సంవత్సరాల తర్వాత వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన నీటి వనరులు జల కళ ను సంతరించుకున్నాయి. అయితే మరి కొద్ది రోజులపాటు ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

## మంటలతో రోడ్డుపై వేగంగా కదిలిన కారు.. షాకైన వాహనదారులు, స్థానికులు

జైపూర్: కారుకు మంటలు వ్యాపించడంతో డ్రైవర్ దానిని రోడ్డు పక్కగా నిలిపాడు. అయితే మంటలంటుకున్న కారు ఉన్నట్టుండి ముందుకు కదిలింది. దీంతో అక్కడున్న పలువురు వాహనదారులు షాక్ అయ్యారు. కదులుతున్న ఆ కారు నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. చివరకు డివైడర్‌ను ఢీకొన్న ఆ కారు ఆగడంతో అంతా ఊరట చెందారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం జైపూర్–అజ్మీర్ వంతెనపై ఒక కారు ప్రయాణించింది. అయితే ఆ కారులోని ఏసీ నుంచి పొగలు రావడాన్ని డ్రైవర్ జితేంద్ర గమనించాడు. దీంతో రోడ్డు పక్కగా పార్క్ చేశాడు. బానెట్‌ను తెరిచి చూడగా ఇంజిన్ నుంచి వచ్చిన మంటలు ఆ కారంతా వ్యాపించాయి. దీంతో డ్రైవర్ అక్కడి నుంచి దూరంగా వెళ్లాడు. కాగా, మంటలు వ్యాపించిన ఆ కారు ఉన్నట్టుండి ముందుకు కదిలింది. ఆ రోడ్డుపై ఉన్న ద్విచక్ర వాహనదారులు, స్థానికులు ఇది చూసి షాక్ అయ్యారు. మంటలు వ్యాపించిన కారు వేగంగా దూసుకురావడం చూసి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. చివరకు వంతెన కింద ఉన్న డివైడర్ పోల్‌ను ఢీకొట్టడంతో ఆ కారు ఆగిపోయింది. మంటల్లో అది కాలిపోయింది. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకున్నారు. కారుకు వ్యాపించిన మంటలను ఆర్పివేశారు. మంటల కారణంగా కారు హ్యాండ్ బ్రేక్ ఫెయిలై ఉంటుందని, దీంతో అది ముందుకు కదిలిందని అధికారులు తెలిపారు. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని చెప్పారు. అయితే మంటలు వ్యాపించిన కారు రోడ్డుపై వేగంగా కదిలిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## 16న సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం..!



**శ్రీనగర్ :** జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేసేందుకు ముహూర్తం ఖరారు అయినట్లు సమాచారం. అక్టోబర్ 16వ తేదీన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపట్టను న్నారని సమాచారం. అయితే శుక్రవారం సీఎం అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా విలేకర్లతో మాట్లాడుతూ.. గత ఆరేళ్లుగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమల్లో ఉందని గుర్తు చేశారు. దీనికి ముగింపు పలికేందుకు కేబినెట్ నోట్ తయారు చేయాల్సి ఉందన్నారు. ఈ నోట్‌ను రాష్ట్రపతి భవన్‌తోపాటు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు సైతం పంపిస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రక్రియా సోమవారం పూర్తవుతుందని తెలిపారు. అనంతరం సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. అన్ని సవ్యంగా జరిగితే బుధవారం అంటే అక్టోబర్ 16వ తేదీన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతానని ఆయన తెలిపారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఇటీవల మూడు విడతలుగా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబర్ 8వ తేదీన వెలువడ్డాయి. ఈ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిలో ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టారు. నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి 42 స్థానాలు, కాంగ్రెస్ పార్టీకి 6 గెలుచుకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు తమను అనుమతించాలంటూ శుక్రవారం సాయంత్రం జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను సీఎం అభ్యర్థి ఒమర్ అబ్దుల్లా భేటీ వెల్లడించారు. అలాగే తమతోపాటు సీపీఐ(ఎం), ఆప్, స్వతంత్ర్య అభ్యర్థులు సైతం తమ వెంట ఉన్నారని ఎల్జీకి ఒమర్ అబ్దుల్లా వివరించారు. 2009 నుంచి 2014 వరకు ఒమర్ అబ్దుల్లా జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. ఇక 2019లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసింది. దీంతో దాదాపు దశాబ్దం అనంతరం ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరిగిన తొలి ఎన్నికలు ఇవి. దాంతో ఆ రాష్ట్ర ఓటరు నేషనల్ కాన్ఫరెన్స్ కూటమికి ఓటు వేసి మద్దతుగా నిలిచారు.

## మాజీ మంత్రి బాబా సిద్దిఖీ దారుణ హత్య.. స్పందించిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ :** ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యపై లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆదివారం తన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ హత్య ఘటనతో మహారాష్ట్రలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలాయనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. ఈ హత్య ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో న్యాయం గెలవాలన్నారు. అయితే బాబా హత్య వార్త తానను షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఈ ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా బాబా కుటుంబానికి రాహుల్ గాంధీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. శనివారం రాత్రి 9.30 గంటలకు బాంద్రాలోని తన కుమారుడు జీషన్ సిద్దిఖీ కార్యాలయం వెలుపల మాజీ మంత్రి బాబా సిద్దిఖీపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆయన కుప్పకూలి పోయారు. దీంతో ఆయనని లీలావతి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మరణించారని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఈ కాల్పులు జరిపింది బిష్ణోయ్ గ్యాంగ్ అని పోలీసులు భావిస్తున్నారు. ఆ క్రమంలో ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. 66 ఏళ్ల బాబా సిద్దిఖీ బాంద్రా పశ్చిమ నియోజకవర్గం నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ హత్య ఘటనపై విచారణను ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇక ఈ హత్యపై ఎన్సీపీ శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీ సుప్రియా సులే సైతం స్పందించారు. ఈ హత్య ఘటన రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తికే ఈ విధంగా జరిగితే ఎలా అని ఆమె ప్రశ్నించారు. ఈ తరహా ఘటనలు ఏ మాత్రం ఆమోదయోగ్యమైనవి ఆమె స్పష్టం చేశారు.

## 'షిండే సర్కారు మహిళలను మోసం చేస్తోంది' ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ధ్వజం



మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం మహిళలను మోసం చేస్తున్నదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి 'లడ్కీ బెహన్ ఇన్‌కమ్ సపోర్ట్ స్కీమ్ ఫర్ వుమెన్'తో మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ పథకానికి బడ్జెట్, నిధుల కేటాయింపులపై స్పష్టత లేనేలేదని అన్నారు. షిండే ప్రభుత్వం ఈ పథకానికి స్పష్టతనిచ్చి, ప్రత్యేకంగా నిధులను కేటాయించగలిగితే తమ పార్టీ వ్యతిరేకించదని చెప్పారు. మహిళల భద్రత, రైతుల ఆందోళన, ఛత్రపతి శివాజీ విగ్రహం కూలిపోవడం లాంటి అంశాల విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ () కూటమి (ఎన్సీపీలోని పవార్ వర్గం, శివసేనలోని ఉద్ధవ్ థాకరే వర్గం, కాంగ్రెస్) శ్వేతపత్రం విడుదల చేసింది. ముఖ్యమంత్రి మాఝీ లడ్కీ బెహన్ ఇన్‌కమ్ సపోర్టు పథకం ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభమైందని, అమితు ఈ పథకానికి నిధులు సమకూర్చడానికి అవసరమైన ఆర్థిక వనరులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర లేవని ప్రతిపక్షం కూటమి విమర్శించింది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794

# టాటా నానో ఈవీ లాంచింగ్ అప్పుడే..




దివంగత వ్యాపార దిగ్గజం రతన్ టాటా కలల ప్రాజెక్ట్, సామాన్యుడి కారు కలను నిజం చేసిన టాటా నానా ఆటోమొబైల్ మార్కెట్‌లో ఓ సంచలనంగా దూసుకొచ్చిన విషయం తెలిసిందే. రూ. లక్షలో కారును తీసుకొచ్చి అప్పట్లో సంచలనం సృష్టించారు. అయితే ఈ కారు ఆశించిన స్థాయిలో మాత్రం ప్రజలను ఆకట్టుకోలేకపోయింది. ఇదిలా ఉంటే ప్రస్తుతం టాటా నానో కొత్త వెర్షన్ అందుబాటులోకి వస్తున్న విషయం తెలిసిందే. ఈసారి మరిన్న ఆకర్షణీయమైన ఫీచర్లతో, ఎలక్ట్రిక్ వెర్షన్‌లో టాటా నానో ఈవీ కారు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టాటా సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఈ కారుకు సంబంధించి ఎన్నో వచ్చాయి. అయితే కంపెనీ మాత్రం ఇప్పటి వరకు ఈ కారుకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ తాజాగా ఈ కారు విడుదలకు సంబంధించి ఎట్టకేలకు ఓ ప్రకటన చేసింది. టాటా నానో ఈవీ కారును ఈ ఏడాది చివరల్లో లేదా వచ్చే ఏడాది మొదట్లో మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో మరోసారి టాటా నానో కారుకు సంబంధించిన చర్చ మొదలైంది. ఈ కారు కచ్చితంగా ప్రజలను ఆకర్షిస్తుందని కంపెనీ ధీమాతో ఉంది. దీనికి కారణం ఇందులో తీసుకురానున్న ఫీచర్లే. మరీ తక్కువ ధర కాకుండా మిడ్ రేంజ్‌లో ఈ కారును తీసుకొస్తుండడమే దీనికి కారణంగా చెప్పొచ్చు.

ఇంతకీ టాటా నానో ఈవీలో ఎలాంటి ఫీచర్లు ఉండనున్నాయి.? ధర ఎంత.? లాంటి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ఫీచర్ల విషయానికొస్తే ఈ కారు 15 కేడబ్ల్యూహెచ్ కెపాసిటీతో కూడిన బ్యాటరీతో రానుంది. ఈ కారును ఒక్కసారి ఛార్జ్ చేస్తే 312 కి.మీల రేంజ్ ఇస్తుందని తెలుస్తోంది. ఇక ఈ కారు గంటకు 120 కి.మీల వేగంతో దూసుకెళ్తుంది. 4 సీట్ కెపాసిటీతో వచ్చే ఈ కారులో 7 ఇంచెస్ టచ్ స్క్రీన్‌తో కూడి ఇన్ఫొమెంట్ సిస్టమ్‌ను అందించనున్నారు. అలాగే ఇందులో 6 స్పీకర్లను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పవర్ స్టీరింగ్, పవర్ విండోస్ ఈ కారు సొంతం. యాంటీ లాక్ బ్రేక్ సిస్టమ్‌తో కూడిన ఈ కారు కేవలం 10 సెకండ్లలో 0 నుంచి 100 కి.మీల వేగాన్న అందుకోగలదు. ఎయిర్ బ్యాగ్స్‌తో రానుంది. ధర విషయానికొస్తే ఈ కారు బేస్ వేరియంట్ రూ. 3.5 లక్షలుగా ఉండనుంది తెలుస్తోంది. ఇందులో టాప్ వేరియంట్ రూ. 5 లక్షల నుంచి రూ. 8 లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. త్వరలోనే ఈ కారుకు సంబంధించిన అధికారిక ఫొటో త్వరలోనే విడుదల చేయనున్నారు.

# మార్కెట్‌కు ఎలక్ట్రిక్ కిక్..!





భారతదేశంలో ఈవీ స్కూటర్ల మార్కెట్ రోజురోజుకూ దూసుకుపోతుంది. ఇటీవల టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు అందరూ తమ కంపెనీ ఈవీలను లాంచ్ చేస్తున్నారు. సెప్టెంబర్‌లో అమ్మకాల విషయానికి వస్తే టీవీఎస్ మోటార్‌ను బజాజ్ ఆటో అధిగమించి రెండవ స్థానాన్ని ఆక్రమించింది. గత నెలలో 21.47 శాతం మార్కెట్ వాటాతో బజాజ్ ఇప్పుడు ఓలా ఎలక్ట్రిక్‌కి దగ్గరగా ఉంది. ఓలా ప్రస్తుతం 27 శాతం వాటాతో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో అమ్మకాలపరంగా రికార్డుల సృష్టిస్తున్న ఈ రెండు కంపెనీల ప్రధాన స్కూటర్ల మధ్య తేడాలను ఓ సారి తెలుసుకుందాం. ముఖ్యంగా ఓలా ఎస్1 ప్రో, ఇటీవల విడుదల చేసిన బజాజ్ చేతక్ బ్లూ 3201 మధ్య ధరతో పాటు ఫీచర్లపరంగా ఉన్న ప్రధాన తేడాలను ఓ సారి చూద్దాం. ఓలా ఎస్1 ప్రో డిజైన్ అందరినీ ఆకట్టుకుటుంది. ముఖ్యంగా ఫ్లాట్ ఫుట్‌బోర్డ్‌తో ఎస్1 ప్రో సౌలభ్యం కోసం అదనపు స్థలాన్ని అందిస్తుంది. ఈ డిజైన్ కార్యాచరణతో పాటు స్కూటర్ పనితీరుకు ప్రాధాన్యతనిస్తుందిజ బజాజ్ చేతక్ బ్లూ 3201 సొగసైన, టైమ్‌లెస్ స్టైల్‌తో వస్తుంది. ముఖ్యంగా సంప్రదాయ డిజైన్‌ను ఇష్టపడే వారికి ఈ స్కూటర్ మంచి ఎంపిక. ఐదు అంగుళాల టీఎఫ్‌టీ స్క్రీన్ వినియోగదారులకు ఎక్కువగా ఆకట్టుకుంటుంది. ఓలా ఎస్1 ప్రో స్కూటర్ సరికొత్త మూవ్ ఓఎస్ 4 ద్వారా ఆధారితమైన రైడింగ్ అనుభవాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా మీరు సమీపంలో ఉన్నప్పుడు మాత్రమే స్కూటర్‌ను అన్‌లాక్ చేసే ఫీచర్ అందరినీ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా రైడ్ జర్నల్ ఫీచర్ మీ అన్ని ప్రయాణాలను ట్రాక్ చేయడంలో మీకు సహాయపడుతుంది. అయితే యాక్సెస్ నియంత్రణలు మీ ఫోన్ ద్వారా జియోఫెన్సింగ్, టైమ్ మేనేజ్‌మెంట్, మోడ్ నియంత్రణలను సెటప్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. బజాజ్ చేతక్ బ్లూ 3201 ఆధునిక ఫీచర్ల శ్రేణి ఆకట్టుకుంటుంది. 5 అంగుళాల టీఎఫ్టీ డిస్‌ప్లేతో రైడర్‌లు మ్యూజిక్, కాల్‌లు, దిశలు, అవసరమైన రైడ్ డేటాను క్రిస్టల్-క్లియర్ వివరాలతో అప్‌డేట్ చేయడానికి అనుమతిస్తుంది. సులభమైన నావిగేషన్‌తో యాప్ ద్వారా గమ్యస్థానాలను ఇన్‌పుట్ చేయడం ద్వారా రైడర్‌లు అప్రయత్నంగా తమ మార్గాన్ని కనుగొనవచ్చు. ముఖ్యంగా ఈ ఫీచర్ పట్టణవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

# పడిపోతున్న స్టాక్ మార్కెట్ సూచీలు..?



భారత స్టాక్ మార్కెట్ ఇటీవల కాలంలో చాలా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటుంది. గత వారంతో పోలిస్తే భారతీయ మార్కెట్లు చాలా తక్కువ ధరకు పడిపోయాయి. దీని ఫలితంగా పడిపోతున్న మార్కెట్ల మధ్య మ్యూచువల్ ఫండ్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) ప్రారంభించడానికి పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతూ ఉంటారు. అయితే భారతీయ స్టాక్ మార్కెట్ ఈ వారం తీవ్ర పతనాన్ని చవిచూసింది. దాని మూడు వారాల విజయాల పరంపరను బ్రేక్ చేసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ, బీఎస్ఈ సెన్సెక్స్ రెండూ దాదాపు 4.50 శాతం క్షీణించాయి. వారాన్ని వరుసగా 25,014.60 మరియు 81,688.45 వద్ద ముగించాయి. 4,100 పాయింట్ల పతనంతో వారం రోజుల్లోనే ఇన్వెస్టర్లకు రూ.16 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. రియల్ ఎస్టేట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ 3 వారాల కనిష్ఠ స్థాయి వద్ద ముగిసింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్ఐపీల్లో పెట్టుబడి సురక్షితమేనా? అనే విషయాన్ని ఓ సారి తెలుసుకుందాం. విదేశీ పెట్టుబడిదారులు (ఎఫ్‌పీఐలు) భారతదేశంలో పెట్టుబడిపై ఇటీవల వెనుకంజ వేస్తున్నారు. అక్టోబరు 4తో ముగిసిన వారంలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) అత్యధికంగా భారతీయ మార్కెట్ల నుంచి దాదాపు రూ.37,088 కోట్లను విత్‌డ్రా చేశారంటే పరిస్థితి ఎలా ఉందో? అర్థం చేసుకోవచ్చు. చైనాలో ఇటీవలి పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా (పీబీఓసీ) వడ్డీ రేట్లను తగ్గించడంతో ప్రత్యేక ఆర్థిక ఉద్దీపన చర్యలతో పాటు రిజర్వ్ అవసరాల నిష్పత్తిని తగ్గించడం ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షిస్తుంది. ఈ చర్యలతో చైనీస్, హాంకాంగ్ మార్కెట్లలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. అందువల్లే భారత్‌లోకి స్టాక్ మార్కెట్‌లు గణీయమైన క్షీణతను నమోదు చేశారు. ఈ గణనీయమైన క్షీణతకు ప్రాథమిక సవాళ్ల కలయిక కారణంగా చెబుతున్నారు. ఇది స్వల్పకాలిక లాభాల స్వీకరణను ప్రేరేపించింది. అయితే భారతదేశ మార్కెట్ వృద్ధి అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపీఐ)పై ఆధారపడి ఉంటుంది. ఇప్పటికే ఆర్‌బీఐ రెపో రేటును యథాతథంగా ఉంచింది. ఆగస్టు 2024లో వరుసగా తొమ్మిదవ సమావేశానికి 6.5 శాతం వద్ద కొనసాగుతుంది. ద్రవ్యోల్బణాన్ని తన మాధ్యమానికి దగ్గరగా తీసుకురావాలని సెంట్రల్ బ్యాంక్ లక్ష్యంగా పెట్టుకున్నందున ఇది మార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఉంటుంది. ఆర్థిక వృద్ధికి మద్దతుగా 4 శాతం టర్మ్ లక్ష్యంగా ఉంది. క్యూ2 ఆదాయాల సీజన్ టీసీఎస్, టాటా ఎలెక్సీ, డీ మార్ట్, ఐఆర్ఈడీఏ వంటి ఇతర సంస్థలతో కూడా ప్రారంభమవుతుంది. ఇది స్టాక్-నిర్దిష్ట కదలికలను నడిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.




# పీపీఎఫ్‌తో కరోడ్‌పతి

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)లో నిర్దిష్ట రీతిలో పెట్టుబడులు పెట్టి, పూర్తి కాలవ్యవధి ఆగితే కోటి రూపాయలకుపైగానే అందుకోవచ్చు. పీపీఎఫ్.. కేంద్ర ప్రభుత్వం అందించే పథకం కావడంతో ఇదో సురక్షిత పెట్టుబడి. ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత ఆనందదాయక జీవితాన్ని ఆస్వాదించేందుకు ఇది చక్కని మార్గం కూడా. పిల్లల చదువు,

వివాహాలు తదితర లక్ష్యాల సాధనకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇక దీనిపై ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను 7.1 శాతం వడ్డీరేటున్నది. దీన్నిబట్టి ఈ పథకంలో గరిష్ఠ స్థాయి పెట్టుబడులు పెడితే కాలపరిమితి తీరాక కోటీశ్వరులమే.

పీపీఎఫ్ ఖాతా మెచ్యూరిటీ 15 ఏండ్లు. ఇందులో ఏటా గరిష్ఠంగా రూ.1.5 లక్షల పెట్టుబడి పెడితే 15 ఏండ్లకు రూ.22.5 లక్షలు అవుతుంది. దీనికి 7.1 శాతం వడ్డీ ప్రయోజనాన్ని జతచేస్తే ఆ మొత్తం రూ.40,68,209 అవుతుంది. వడ్డీ వాటానే రూ.18,18,209. ఇక మీ పీపీఎఫ్ ఖాతాను నిర్ణీత కాలపరిమితి తీరాక ఐదేండ్ల చొప్పున రెండుసార్లు అంటే 10 సంవత్సరాలు పొడిగించుకుంటే మొత్తం 25 ఏండ్ల తర్వాత మీరు పెట్టిన పెట్టుబడి రూ.1,03,08,014. 97 అవుతుంది. ఒకవేళ మరో ఐదేండ్లు దీన్ని ఆపితే అది రూ.1,54,50,910.59కి చేరుతుంది. కాగా, పీపీఎఫ్ ఖాతాలో ఒక ఆర్థిక సంవత్సరానికి కనిష్ఠంగా రూ.500, గరిష్ఠంగా రూ.1.5 లక్షలు డిపాజిట్ చేసుకోవచ్చు. రూ.50కి తగ్గకుండా ఎన్నిసాట్లరైనా డిపాజిట్లు చేయవచ్చు. డిపాజిట్లకు ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద ప్రయోజనాలుంటాయి. అలాగే వడ్డీ ఆదాయానికీ పన్ను మినహాయింపులు వర్తిస్తాయి.

# గోల్డ్‌లోన్ సంస్థలకు ఆర్బీఐ వార్నింగ్..




సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడి మార్గాలలో బంగారం కొనుగోలు ఒకటి. దీని ధర పెరుగుతూనే ఉంటుంది కానీ ఎప్పుడూ తగ్గదు. అందుకే చాలామంది తమ డబ్బులను బంగారంపై ఇన్వెస్ట్ చేస్తారు. ముఖ్యంగా మహిళలు బంగారం కొనుగోలుకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ప్రతి నెలా చేసిన పొదుపుతో బంగారం ఆభరణాలను కొనుగోలు చేస్తారు. అలాగే అత్యవసర సమయంలో డబ్బు అవసరమైనప్పుడు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు కూడా తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఎలా చూసినా బంగారం కొనుగోలు వల్ల ప్రయోజనమే కానీ నష్టం ఉండదు. ప్రస్తుతం బంగారం ధర గరిష్ట స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో దానిపై బ్యాంకులు ఇచ్చే రుణ పరిమాణం కూడా ఎక్కువైంది. బ్యాంకులు, ఇతర సంస్థలు ఇచ్చే రుణాలలో ఎక్కువగా బంగారం మీద ఇచ్చేవే అధికంగా ఉంటున్నాయి. అయితే కొన్ని సంస్థలు బంగారం రుణాల విషయంలో నిబంధనలు పాటించడం లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గుర్తించింది. ఆ లోపాలను సరిదిద్దుకోవాలని ఆయా సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది.

ఆర్బీఐ సెప్టెంబర్ 30వ తేదీన ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. కొన్నిగోల్డ్ లోన్ సంస్థలు బంగారు ఆభరణాల రుణాలను మంజూరు చేసే విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నట్టు తెలిపింది. ముఖ్యంగా మదింపు, డ్యు డిలిజెన్స్, ఎండ్ యూజ్ మానిటరింగ్, వేలం పారదర్శకత, లోన్ లు వాల్యూ (ఎల్ టీవీ) మానిటరింగ్, రిస్క్ వెయిట్ అప్లికేషన్ లో గణనీయమైన లోపాలు ఉన్నట్టు స్పష్టం చేసింది. వీటిని మూడు నెలల్లో సరిచేసుకోవాలని ఆయా సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. బంగారు రుణాలు తీసుకునేవారు కొన్ని అంశాలను జాగ్రత్తగా గమనించాలి. ఆర్బీఐ ఆమోదించిన రుణదాతల వడ్డీరేట్లు, చార్జీలను గమనించాలి. దాని ద్వారా మీకు వీలుగా ఉండే రుణదాతను ఎంచుకునే వీలుంటుంది. బ్యాంకులు, ఎన్బీఎఫ్సీలు, ఫిన్ టెక్ రుణదాతలు ప్రకటించిన ఆఫర్లపై జాగ్రత్తగా ఉండాలి. వాటి వెనుక కొన్ని కఠినమైన నిబంధనలు ఉండే అవకాశం ఉంది.

# కార్పొరేట్ ఫలితాలే కీలకం




వరుసగా రెండు వారాలు నష్టపోయిన దేశీయ సూచీలు, రాబోయే రోజుల్లో స్థిరీకరించుకుంటాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధాన కంపెనీలు తమ సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలను ఈవారం ప్రకటించనున్నందున, స్క్రిప్ ఆధారిత కదలికలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు,

ద్రవ్యోల్బణ గణాంకాలు, ముడిచమురు ధరలు కీలకం కానున్నాయి. మొత్తంమీద మదుపర్ల సెంటిమెంటు బలహీనంగానే ఉందని అంచనా. సెప్టెంబరులో ఉద్దీపనలు ప్రకటించిన చైనా మార్కెట్‌లోకి, ప్రపంచ పెట్టుబడులు కొంత మళ్లాయి. అయితే ఈనెల 12 నాటి ఆర్థికసాయ ప్రకటనలో స్పష్టత లేకపోవడం, ఎలా దారితీస్తుందో చూడాలని సూచిస్తున్నారు. ఎఫ్ఐఐలు మళ్లీ దేశీయ మార్కెట్లో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉన్నా, షేర్ల విలువల దిద్దుబాటు కోసం చూస్తున్నారని భావిస్తున్నారు. టీసీఎస్ ఫలితాలు అంచనాలు అందుకోకపోవడంతో, సోమవారం వెలువడే రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఫలితాల కోసం చూస్తున్నారు. నిఫ్టీ 50కి సమీప నిరోధం 25250-25300 పాయింట్ల శ్రేణిలో ఉంటుందని అంచనా. దీనిని అధిగమిస్తే, మరింత రాణిస్తుంది. ఒకవేళ కిందకు వస్తే 24800-24700 శ్రేణిలో మద్దతు లభిస్తుందని చెబుతున్నారు. రూ.27,870 కోట్ల సమీకరణ కోసం వస్తున్న హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ (ఈనెల 15-17 తేదీల్లో)పై మదుపర్లు ఆసక్తిగా ఉన్నారు.

# గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.988 కోట్లు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ స్థానిక సంస్థల కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు రూ.988 కోట్లకుపైగా మొదటి విడత విడుదలైంది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ప్రటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ స్థానిక సంస్థలకు (ఆర్‌ఎల్‌బి) 2024-25 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌ల మొదటి విడతను కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రానికి అన్‌టైడ్ గ్రాంట్లు మొత్తం రూ.395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్‌లు మొత్తం రూ.593.2639 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులు రాష్ట్రంలో సక్రమంగా ఎన్నికైన తొమ్మిది అర్హతగల జిల్లా పంచాయతీలు, 615 అర్హతగల బ్లాక్ పంచాయతీలు, 12,853 అర్హతగల గ్రామ పంచాయతీలకు సంబంధించినవని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ పేర్కొంది. అన్‌టైడ్ గ్రాంట్లు వ్యవసాయం, గ్రామీణ గృహాల నుంచి విద్య, పారిశుధ్యం వరకు రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌లోని 29 విషయాల్లో నిర్దిష్ట స్థానిక అవసరాలను పరిష్కరించేందుకు పంచా%య%3తీలను అనుమతిస్తుందని, అయితే, ఈ నిధులు జీతాలు లేదా ఇతర ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చుల కోసం ఉపయోగించకూడదని పేర్కొంది. టైడ్ గ్రాంట్లు పారిశుధ్యం, బహిరంగ మలవిసర్జన రహిత (ఒడిఎఫ్) స్థితి నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ, నీటి రీసైక్లింగ్, గృహ వ్యర్థాల శుద్ధితో సహా నీటి నిర్వహణ వంటి ప్రధాన అంశాలపై ఖర్చు చేయాలంది. ఈ గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రంతోపాటు రాజస్థాన్‌కు కూడా విడుదల చేసింది. రాజస్థాన్‌కు మొత్తం రూ.1,267 కోట్లు విడుదల చేసింది. ఆ రాష్ట్రంలో ఎన్నికైన 22 అర్హత గల జిల్లా పంచాయతీలు, 287 అర్హత గల బ్లాక్ పంచాయతీలు, 9,068 అర్హత గల గ్రామ పంచాయతీలకు రూ.507.1177 కోట్ల అన్‌టైడ్ గ్రాంట్లు, రూ.760.6769 కోట్ల టైడ్ గ్రాంట్లు విడుదల చేసింది.

# ట్రంప్ హత్యకు మరోసారి కుట్ర..!



అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ హత్యాయత్నం విఫలం అయ్యింది. దీంతో, మూడోసారి ట్రంప్ పై హత్యకు కుట్ర జరిగింది. కాలిఫోర్నియాలోని కోచెల్లాలో ట్రంప్ నిర్వహిస్తున్న ర్యాలీలో ఓ వ్యక్తి రెండు గన్ లతో సంచరించాడు. ఈ విషయం తమకు అందిందని సీక్రెట్ సర్వీసెస్ తెలిపాయి. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించాయి. అతడు లాస్ వేగాస్ కు చెందిన వేం మిల్లర్ అని పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్ గానీ, ర్యాలీకి హాజరైన వారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. వేం మిల్లర్ నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీ పాస్‌తో ర్యాలీ స్టేజీకి సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హై కెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడ్ని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగాల్సిన మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు. ఇకపోతే, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఇప్పటికే రెండుసార్లు హత్యాయత్నం జరిగింది. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ట్రంప్ ని కాపాడారు. అంతే కాకుండా ఆఘటనలో నిందితుడు సహా పౌరుడు చనిపోయాడు. మరోసారి ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. ఫెన్సింగ్ నుంచి నిందితుడు గన్ తో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# ప్రపంచదేశాల్లో మార్పు తెచ్చే వ్యక్తి..

## మోడీపై బ్రిటన్ మాజీ ప్రధాని ప్రశంసలు



బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ ప్రధాని నరేంద్ర మోడీని ప్రశంసలతో ముంచెత్తారు. ప్రపంచదేశాల్లో మార్పు తెచ్చే ఉన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. కాగా.. మోడీ గురించి ఓ పుస్తకంలో బోరిస్ జాన్సర్ రాసిన పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాగా ఈ పుస్తకం త్వరలో యూకేలో విడుదల కానుంది. 'అన్‌లీష్డ్' పేరిట బోరిస్ జాన్సన్ రాసిన పుస్తకంలో ఆయన తన రాజకీయ జీవితం గురించి ప్రస్తావిస్తూ.. ప్రధాని మోడీతో సమావేశమైన వివిధ సందర్భాల గురించి వివరించారు. మోడీతో తన మొదటి సమావేశం గురించి ప్రస్తావించారు. ఆయనను కలిసినప్పుడు తాను ఆనందంగా ఉంటానని పేర్కొన్నారు.తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో మోడీ ఒకరని తెలిపారు. ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా-వాణిజ్య ఒప్పందాలకు మోడీ పునాది వేశారన్నారు. "2022లో నేను పలు వివాదాల్లో చిక్కుకున్నాను. వీటిపై బ్రిటన్ వ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. దీంతో ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. కానీ.. రిషి సునాక్ నాకు ద్రోహం చేశారు. ఆయన కారణంగానే సొంత పార్టీ నేతలు కూడా నాకు దూరమయ్యారు" అని బోరిస్ జాన్సన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తన మాజీ భార్య మెరీనా వీలర్ సిక్కు వారసత్వ కుటుంబానికి సంబంధించిన వారని ఆయన వెల్లడించారు. ఇదే పుస్తకంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై బోరిస్ చేసిన సంచలన ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి.

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ నెతన్యాహుపై బోరిస్ సంచలన ఆరోపణలు చేశారు. నెతన్యాహు ఓసారి తన వ్యక్తిగత బాత్‌రూమ్‌ను ఉపయోగించారని.. ఆ తర్వాత అందులో వాయిస్ వినే ఎక్విప్ మెంట్ ఉన్నట్లు గుర్తించామన్నారు. తాను బ్రిటన్ విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు ఈ ఘటన జరిగిందన్నారు.

# రాజీనామా చేస్తాం మరో 77మంది వైద్యుల హెచ్చరిక!




కొల్‌కతా: ఆర్‌జి కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచార ఘటనలో బాధితురాలికి న్యాయం చేయాలంటూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని సీనియర్ వైద్యులు హెచ్చరించారు. జూడాలకు పలు ప్రభుత్వ ఆస్పత్రులకు చెందిన దాదాపు 200మందికి పైగా సీనియర్ వైద్యులు తమ సంఘీభావం ప్రకటించి మూకుమ్మడిగా రాజీనామా చేశారు. తాజాగా మరో 77మంది వైద్యులు అందుకు సిద్ధమయ్యారు. కల్యాణి జెఎన్‌ఎం ఆస్పత్రికి చెందిన 77మంది వైద్యులు పశ్చిమ బెంగాల్ ఆరోగ్య వర్సిటీ రిజిస్ట్రార్‌కు పంపిన ఈ- మెయిల్‌లో తమ నిర్ణయాన్ని వెల్లడించారు. అక్టోబర్ 14 వరకు గడువు ఇస్తున్నామని.. ఈ లోగా డిమాండ్లు పరిష్కరించకపోతే తమ విధులను నిలిపివేస్తామని హెచ్చరించారు. జూనియర్ వైద్యుల నిరవధిక నిరాహార దీక్షకు సంఘీభావం తెలపడంతో పాటు వారి ఆరోగ్యం క్షీణిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్యులు రిజిస్ట్రార్‌కు పంపిన ఈ-మెయిల్‌లో పేర్కొన్నారు. పనిచేసే చోట తాము ఎదుర్కొంటున్న మానసిక ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితుల్లో పనిచేయలేకపోవడం వెనుక ఉన్న కారణాలను సైతం ప్రస్తావించారు. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ కనబడకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బాధితురాలికి న్యాయం చేయడంతో పాటు ఆరోగ్య కార్యదర్శి ఎన్.ఎస్.నిగంను తక్షణమే తొలగించడం, పనిచేసే చోట భద్రతాచర్యలు తీసుకోవడం వంటి డిమాండ్లను అక్టోబర్ 14లోగా పరిష్కరించాలని.. లేదంటే అధికారికంగా తాము మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు. ఇదే అంశంపై ఇప్పటికే పలువురు వైద్యులు మూకుమ్మడి రాజీనామాలు పంపగా.. అవి చెల్లవని ప్రభుత్వం శనివారం ప్రకటించింది. సర్వీస్ నిబంధనలకు అనుగుణంగా వ్యక్తిగతంగా వైద్యులు రాజీనామా చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

# పాకిస్తాన్ లో హింస...11మంది మృతి

పాకిస్తాన్ వాయువ్య ఖైబర్ పక్తుంఖ్వా ప్రావిన్స్ లో మరోసారి చెలరేగిన హింసలో ముష్కరులు ప్రయాణీకుల వాహనంపై కాల్పులు జరపడంతో 11 మంది ప్రయాణీకులు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో ఉన్న కుర్రం జిల్లాలోని కంజ్ అలిజాయి ప్రాంతంలో ముష్కరులు ప్రయాణీకుల వాహనంపై మెరుపుదాడి చేశారని కుర్రం డిప్యూటీ కమిషనర్ జావిదుల్లా మెహసూద్ చెప్పారు. గుర్తు తెలియని దుండగులు ప్రయాణికుల వాహనంపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, ఒక మహిళతో సహా మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టి పారిపోతున్న నిందితులను పట్టుకునేందుకు సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారని ఆయన చెప్పారు.

కాగా ఇప్పటి వరకు ఈ కాల్పుల ఘటనకు ఏ తీవ్రవాద గ్రూపు బాధ్యత వహించలేదని చెప్పారు. పాక్-ఆఫ్ఘాన్ సరిహద్దుకు సమీపంలోని కుంజ్ అలీజాయ్ పర్వతాలు, అక్కడి రోడ్లపై కాల్పులు జరిగినట్లు కుర్రం డిప్యూటీ కమిషనర్ తెలిపారు. గతంలో కూడా ఇలాంటి ఘర్షణలు పాక్‌లో చోటు చేసుకున్నాయి. గత నెలలో ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్‌లో జరిగిన అల్లర్లలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతుండటంతో అక్కడి ప్రజలలో తీవ్ర ఆందోళన నెలకొంది.

# కమలా హారిస్‌కు మద్దతుగా ఏఆర్ రెహమాన్ ఏం చేయనున్నారంటే?



భారతదేశంలో ఎన్నికలు జరిగినప్పుడు వివిధ పార్టీలు ప్రచారంలో భాగంగా పాటలను విడుదల చేస్తుంటాయి. ఏవైనా హిట్ పాటలను ఎంచుకుని, దాని లిరిక్స్ ను మార్చి సాంగ్స్‌ను రూపొందిస్తుంటాయి. ఇది చాలా ఏళ్లుగా కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో ఈ పాటలు చాలా కీలక పాత్ర పోషిస్తుంటాయి. కొన్ని పాటలు కూడా చాలా ఫన్నీగా ఉంటాయి. కొన్ని పాటలు ప్రత్యర్థులను విమర్శించేలా కూడా ఉంటాయి. ప్రస్తుతం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. భారత సంతతికి చెందిన కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది హాలీవుడ్ వ్యక్తులు కమలా హారిస్‌కు మద్దతు తెలుపుతున్నారు. అలాగే ఎలోన్ మస్క్‌తో పాటు కొంతమంది వ్యాపారవేత్తలు ట్రంప్‌కు మద్దతు పలికారు. అమెరికాలో విపరీతమైన పాపులారిటీ ఉన్న భారతీయుడు ఏఆర్ రెహమాన్, కమలా హారిస్‌కు మద్దతుగా ఓ మ్యూజిక్ వీడియోను విడుదల చేయనున్నారు. ఏ ఆర్ రెహమాన్ ఇప్పటికే కమలా హారిస్ కోసం ఒక మ్యూజిక్ వీడియోను రికార్డ్ చేశారు. ఈ మ్యూజిక్ వీడియో నిడివి 30 నిమిషాలు ఉంటుందని సమాచారం. ఈ మ్యూజిక్ వీడియోలో చాలా పాటలు ఉన్నాయి. ఈ మ్యూజిక్ వీడియో అమెరికా కాలమానం ప్రకారం అక్టోబర్ 13 రాత్రి (భారత కాలమానం ప్రకారం అక్టోబర్ 14 ఉదయం) విడుదల కానుంది. కమలా హారిస్ ప్రచారాన్ని పర్యవేక్షిస్తున్న సంస్థల్లో ఒకటైన ఆసియా-అమెరికన్ పసిఫిక్ ఐలాండర్ విక్టరీ ఫండ్ రెహమాన్ మ్యూజిక్ వీడియో నిర్మాణంలో కీలకపాత్ర పోషించింది. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ వీడియోను అతని యూట్యూబ్ ఛానెల్‌లో విడుదల చేయనున్నారు. ఈ విషయమై ఏఏపీఐ అధ్యక్షుడు శేఖర్ నరసింహ మాట్లాడుతూ.. 'ఈ మ్యూజిక్ వీడియో ద్వారా అమెరికా ప్రగతికి, శాంతికి, ప్రాతినిధ్యానికి అనుకూలంగా నిలబడే నాయకులు, కళాకారులు తమ గళాన్ని వినిపించారు. 'ఇది పాట మాత్రమే కాదు, అంతకంటే ఎక్కువ. సురక్షితమైన, అందమైన భవిష్యత్తు కోసం ఓటింగ్‌లో పాల్గొని ఓటు వేయమని మా సంఘాలను ప్రోత్సహించడానికి రూపొందించిన వీడియో ఇది.

ఈ మ్యూజిక్ వీడియోలో, కమలా హారిస్ సందేశం, ఆమె లక్ష్యం, ఉద్దేశాలతో పాటు రెహమాన్ హిట్ పాటలు కూడా ఉంటాయి' అని చెప్పుకొచ్చారు. విశేషమేమిటంటే ప్రపంచ స్థాయి పాప్ స్టార్ బియాన్స్ ఇప్పటికే కమలా హారిస్ కోసం ఓ పాటను రూపొందించారు.

# ఇజ్రాయెల్ - ఇరాన్ ప్రతీకార

## దాడుల వేళ కీలక పరిణామం..!



ఇరాన్‌పై ప్రతీకార దాడులకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎలాంటి సాహసం చేయవద్దని ఇజ్రాయెల్‌ను రష్యా హెచ్చరించింది. మరోవైపు ఇజ్రాయెల్‌కు సైనిక సహాయం అందించేందుకు అమెరికా సిద్ధమైంది. అమెరికా తన అత్యాధునాతన యాంటీ బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థను ఇజ్రాయెల్‌కు పంపేందుకు సిద్ధమవుతోంది. ఇరాన్‌పై ప్రతీకార దాడి తర్వాత ఇజ్రాయెల్‌కు రక్షణ కల్పించేందుకు అమెరికా ఈ వ్యవస్థను అమలు చేస్తోంది. మరోవైపు ఇజ్రాయెల్ నుంచి తమ సైన్యాన్ని దూరంగా ఉంచాలని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికా త్వరలో టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఇజ్రాయెల్‌కు పంపేందుకు సిద్ధమవుతోంది. ఈ వ్యవస్థ ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ఆపగలదు. ఆదివారం(అక్టోబర్ 13) పెంటగాన్ ప్రెస్ సెక్రటరీ పాట్ రైడర్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని ధృవీకరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 13, అక్టోబరు 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడుల తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ ఆదేశాల మేరకు, రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఇజ్రాయెల్ వైమానిక రక్షణను బలోపేతం చేసే మిషన్‌ను ప్రారంభించినట్లు పాట్ రైడర్ తెలిపారు. ఒక టెర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్ బ్యాటరీ, ట్రూప్‌ల బృందాన్ని ఇజ్రాయెల్‌కు పంపనున్నట్లు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ నుంచి తమ సైన్యాన్ని దూరంగా ఉంచాలని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. ఇజ్రాయెల్‌లో తన అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ థాడ్‌ను మోహరించే అమెరికా ప్రణాళికపై ఇరాన్ ఈ హెచ్చరిక చేసింది. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ భయం కారణంగా, ఇజ్రాయెల్‌లో థాడ్ యూనిట్‌ను మోహరించాలని అమెరికా తీవ్రంగా పరిశీలిస్తోంది. ఈ యూనిట్ సంక్లిష్ట ప్రక్రియను నిర్వహించడానికి అమెరికన్ సైనికులను కూడా అక్కడ మోహరిస్తారు.

# ఆవుల షెడ్‌ను శుభ్రం చేయడంతో క్యాన్సర్‌ను నివారించవచ్చు

లక్నో : చంద్రునిపై రాకెట్లను ప్రయోగించేంతగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినా .. కొందరు బిజెపి నేతలు మూఢనమ్మకాలను వ్యాప్తి చేస్తున్నారు. గతంలో గో మూత్రంతో కరోనాను నివారించవచ్చంటూ బిజెపి నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం గర్హనీయం.ఆవుల షెడ్‌లో నివసించడం, శుభ్రం చేయడం వలన క్యాన్సర్ వ్యాధి నయమౌతుందని తాజాగా ఓ యుపి మంత్రి వ్యాఖ్యానించారు. పైగా ఆవు వీపుపై నిమరడం వలన రక్తపోటు తగ్గుతుందని ప్రకటించారు. యుపిలోని నౌగవా పకాడియాలో కన్హా ఆవుల షెడ్ (గోశాల) ప్రారంభోత్సవం సందర్భంగా యుపి మంత్రి సంజరు సింగ్ గాంగ్వార్ ఈ వ్యాఖ్యలు చేశారు. రక్తపోటుతో బాధపడుతున్నవారు ఆవు వీపును రోజుకి రెండు సార్లు నిమరాలని, దీంతో పది రోజుల్లో వారి మందుల మోతాతు 20 ఎంజి నుండి 10 ఎంజికి తగ్గించగలదని పేర్కొన్నారు. ఆవు పిడకలను కాల్చడంతో వచ్చే పొగతో దోమలను నివారించవచ్చని అన్నారు. ఆవుల ప్రతి ఉత్పత్తి ప్రయోజనకరమేనని పేర్కొన్నారు. తమ పొలాల్లోని పంటను మేస్తున్న పశువుల గురించి రైతుల ఆందోళనను ప్రస్తావిస్తూ.. వారికి ఆవుల పట్ల గౌరవం లేకపోవడం వలనే సమస్య ఉత్పన్నమవుతుందని అన్నారు. గాంగ్వార్ 2012 అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి టికెట్‌పై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం 2017లో బిజెపిలో చేరి, పిలిభిత్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. 2022 ఎన్నికల్లో మరోసారి గెలవడంతో యోగి పభుత్వం మంత్రి పదవిని కట్టబెట్టింది.

# ఉక్రెయిన్, రష్యా పరస్పర డ్రోన్ల దాడులు

కైవ్: 47 ఉక్రేనియన్ డ్రోన్‌లను రష్యా కూల్చివేసినట్లు శనివారం తెలిపింది. అయితే కైవ్ మాస్కో చేత కాల్చబడిన 24 డ్రోన్‌లను తటస్థీకరించినట్లు నివేదించింది. రష్యా సరిహద్దు ప్రాంతం బెల్గోరోడ్ నుండి అనేక క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రేనియన్ వైమానిక దళం తెలిపింది. ఉక్రెయిన్‌పై రష్యా 28 డ్రోన్‌లను ప్రయోగించిందని, వాటిలో 24 సుమీ, పోల్టావా, డ్నిప్రోపెట్రోవ్స్క్, మికోలయేవ్ మరియు ఖెర్సన్ ప్రాంతాల్లో ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఉక్రేనియన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ కూడా, కైవ్ దళాలు తూర్పు రష్యా ఆక్రమిత లుగాన్స్క్ ప్రాంతంలోని ఒక ఇంధన డిపోను రాత్రిపూట దాడి చేసి నిప్పంటించాయని చెప్పారు. వివరాలను స్పష్టంగా పేర్కొనలేదు. ఈ దాడిని మాస్కో ధృవీకరించలేదు. అయితే ఆగ్నేయ క్రాస్నోడార్ ప్రాంతంలో 17, అజోవ్ సముద్రం మీదుగా 16 మరియు కుర్స్క్ సరిహద్దు ప్రాంతంలో 12 సహా 47 ఉక్రేనియన్ డ్రోన్‌లను తమ బలగాలు రాత్రిపూట కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉక్రేనియన్ డ్రోన్ దాడులు మూడు ఇళ్లు దెబ్బతిన్నాయని, ఒక వాహనానికి నిప్పు పెట్టాయని క్రాస్నోడార్ గవర్నర్ టెలిగ్రామ్‌లో తెలిపారు.



# బొప్పాయి గింజలు తినడం ప్రయోజనమా?

బొప్పాయి పండు వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఇందులో శరీరానికి కావలసిన విటమిన్ లు కూడా అందుతాయి. అందుకే వైద్యులు వీటిని తరచుగా తీసుకోమని చెబుతూ ఉంటారు. ఇకపోతే మామూలుగా మనం బొప్పాయి కాయి కోసినప్పుడు అందులో విత్తనాలు రావడం అన్నది సహజం. ఈ విత్తనాలను పారేసి పండ్లు మాత్రమే తింటూ ఉంటాం. మీకు తెలుసా ఈ అబ్బాయి పండు విత్తనాల వల్ల కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు. మరి బొప్పాయి విత్తనాల వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం. బొప్పాయి గింజల్లో జీర్ణక్రియకు సహాయపడే పాపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన జీర్ణక్రియకు ఎంతో బాగా సహాయపడుతుంది. ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను నివారించడానికి మీరు భోజనం తర్వాత ఒక టీ స్పూన్ తాజా బొప్పాయి గింజలను తీసుకోవచ్చుట. అలాగే బొప్పాయి విత్తనాలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరం నుండి విషాన్ని తొలగించడానికి, కాలేయ పనితీరుకు తోడ్పడతాయని చెబుతున్నారు. బొప్పాయి గింజల్లో ఉండే సమ్మేళనాలు కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గింజలను గ్రైండ్ చేసి, వాటిని ఒక గ్లాసు రసం లేదా నీటిలో కలపాలనీ చెబుతున్నారు. కాలేయ ఆరోగ్యానికి తోడ్పడటానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు రోజుకు ఒకసారి తీసుకోవాలట. అదేవిధంగా బొప్పాయి గింజల్లో ఫ్లేవనాయిడ్లు , ఫినాలిక్ సమ్మేళనాలు ఉండటం వల్ల వాపు తగ్గుతుంది. ఆర్థరైటిస్ వంటి ఇన్ఫ్లమేటరీ పరిస్థితుల నుండి ఉపశమనం లభిస్తుంది. బొప్పాయి గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు , యాంటీ ఇన్ఫ్లమేటరీ కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. మీరు సలాడ్లు, స్మూతీలు లేదా పెరుగుపై పిండిచేసిన విత్తనాలను చల్లుకోవచ్చుట.వాటి యాంటీ ఆక్సిడెంట్ , యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాల నుండి నట్టి రుచిని , ప్రయోజనం పొందవచ్చని చెబుతున్నారు. బొప్పాయి గింజలు విటమిన్ సి తో నిండి ఉన్నాయి.

# ఈ పానీయాలు స్ట్రోక్ ప్రమాదాన్ని ఎందుకు పెంచుతాయి.?

గుండె ఆరోగ్యం విషయానికి వస్తే మనం తినే, త్రాగే వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ముఖ్యం. కార్బోనేటేడ్ డ్రింక్స్, కృత్రిమ పండ్ల రసాలను తీసుకోవడం వల్ల మన శరీరంలో స్ట్రోక్ రిస్క్ పెరుగుతుందని మీకు తెలుసా? దీనితో పాటు, ఒక వ్యక్తి ప్రతిరోజూ నాలుగు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే, అది స్ట్రోక్‌కు దారితీస్తుందని మరో అధ్యయనం షాకింగ్‌గా వెల్లడించింది. రోజుకు నాలుగు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే స్ట్రోక్ ముప్పు చాలా రెట్లు పెరుగుతుందని ఈ పరిశోధన చెబుతోంది. అంతేకాదు శీతల పానీయాలు తాగేందుకు ఇష్టపడుతున్నారు. అయితే ఇది ఆరోగ్యానికి కూడా హానికరం. అయితే ఇవి ఏ విధంగా ప్రమాదకరం? మనల్ని మనం రక్షించుకోవడానికి ఎలాంటి పద్ధతులు పాటించాలో తెలుసుకోండి. మెక్‌మాస్టర్ యూనివర్సిటీ కెనడా , యూనివర్సిటీ ఆఫ్ గాల్వే కాఫీ లేదా ఇతర చక్కెర పానీయాలపై పరిశోధనలు చేశాయి. దీని ప్రకారం, కార్బోనేటేడ్ పానీయాలు లేదా కృత్రిమ పండ్ల రసాలను తరచుగా తీసుకోవడం వల్ల స్ట్రోక్ ముప్పు 37 శాతం పెరుగుతుంది. మరొక



అధ్యయనం ప్రకారం, చక్కెరతో చేసిన కార్బోనేటేడ్ పానీయాలు స్ట్రోక్ ప్రమాదాన్ని 22 శాతం పెంచుతాయి. ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ స్ట్రోక్ , ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ స్ట్రోక్‌లో ప్రచురించబడింది. ఈ ప్రాజెక్టులో 27 దేశాల నుంచి 27 వేల మంది పాల్గొన్నారు. వారిలో 13,500 మందికి మొదటిసారిగా స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచే ఈ పానీయాల గురించి ఏమిటి? ఇది ఆరోగ్యానికి ఎందుకు హానికరం? నిపుణుల అభిప్రాయం ప్రకారం.

# భోజనం మానేస్తే బరువు తగ్గుతారా..!

మనలో చాలామంది అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. ఇక బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. డైట్లు ఫాలో అవ్వడం,ఆహారం తినడం మానేయడం, ఎక్సర్సైజులు చేయడం జిమ్ కి వెళ్లడం లాంటివి చేస్తూ ఉంటారు. కొన్ని కొన్ని సార్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా బరువు మాత్రం తగ్గరు. అయితే కొంతమంది భోజనం తినడం మానేస్తే బరువు తగ్గుతారని తినడం మానేయడం లేదంటే తక్కువగా తినడం లాంటివి చేస్తూ ఉంటారు. కానీ అలా అసలు చేయకూడదని చెబుతున్నారు. ఎందుకంటె మనం అన్ని విధాలా ఆరోగ్యంగా ఉండాలంటే మన



శరీరానికి పోషకాహారం చాలా చాలా అవసరం. మంచి పోషకాలు ఉన్న సమతుల్య ఆహారాన్ని తింటే మన శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని చెబుతున్నారు. మనం ఆరోగ్యంగా ఉండటానికి వివిధ రకాల పండ్లను, తృణధాన్యాలను, సన్నని ప్రోటీన్లు, తక్కువ కొవ్వు పాల ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన కొవ్వులను మన రోజువారి ఆహారంలో చేర్చాలి. ఆరోగ్యంగా ఉండటానికి ప్రాసెస్ చేసిన, చక్కెర ఆహారాలు, మందును తగ్గించాలి. మనం ఎక్కువ కాలం ఆరోగ్యంగా బతకడానికి సరైన పోషకాహారం అవసరమని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. కానీ బరువు తగ్గాలనుకునే చాలా మంది భోజనాన్ని తినడమే మానేస్తున్నారు. ఇలా ఉంటే బరువు తగ్గుతామని నమ్ముతున్నారు. కానీ దీనివల్ల లేనిపోని అనారోగ్య సమస్యలొస్తాయట. భోజనాన్ని మానేయడం మీ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదట. ఎందుకంటే భోజనాన్ని మానేయడం వల్ల మీరు తర్వాత రోజు అతిగా తినే అవకాశం ఉంది.

అంతేకాదు దీనివల్ల మీ జీవక్రియ కూడా నెమ్మదిస్తుందట. దీనివల్ల మీరు బరువు తగ్గడం కష్టమవుతుంది. అందుకే బరువు తగ్గడానికి భోజనాన్ని మానేయడానికి బదులుగా రోజంతా కొద్ది కొద్దిగా ఎక్కువ సార్లు తినడానికి ప్రయత్నించాలనీ చెబుతున్నారు. దీనివల్ల మీ జీవిక్రియ స్థిరంగా ఉంటుందట. అలాగే మీ శరీర శక్తి స్థాయిలు కూడా మెరుగ్గా ఉంటాయని చెబుతున్నారు.

# మైదా మంచిదని అతిగా తింటున్నారా?

సాధారణంగా చాలామంది చపాతి, పరోట, రుమాలీ రోటి, తందూరీ రోటి వంటి వంటకాలను ఇష్టంగా తింటారు. అవి ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉండకపోవచ్చు, కానీ వాటి తయారీకి ఎక్కువగా మైదాను వాడితే అది ముప్పు తెచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇండ్లలో ఎలా ఉన్నా, బాహ్య హెూటళ్ల మరియు టిఫిన్ సెంటర్లలో మైదాను విపరీతంగా ఉపయోగిస్తున్నారు. మైదాపిండి గోధుమ పిండి కంటే తక్కువ ధరకు అందుబాటులో ఉండటం, అలాగే మైదాతో చేసిన వంటకాలు తెల్లగా మరియు రుచిగా ఉండటం వల్ల అది ఎక్కువగా వినియోగం అవుతోంది. కానీ ఆరోగ్యానికి మంచిది కాదని, మైదా పిండితో చేసిన ఆహారాలను తినేముందు ఒకటి లేదా రెండు సార్లు బాగా ఆలోచించమని హెల్త్ ఎక్స్పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. మిల్లుల్లో గోధుమ పిండిని బాగా పాలిష్ చేసి, వివిధ రసాయనాలను కలిపి మైదా పిండి తయారు చేస్తారు. అధికంగా పాలిష్ చేయడం వల్ల మైదా పిండికి మెత్తదనం రావడంతో పాటు, క్లోరైడ్ గ్యాస్, బెంజైల్ పెరాక్సైడ్ వంటి రసాయనాల మిక్సింగ్ వలన తెల్లదనం వస్తుంది. ఈ రసాయనాలు ఆరోగ్యానికి హానికరం. అందుకే, చైనా మరియు యూరప్ దేశాలు బెంజైల్ పెరాక్సైడ్ వాడకంపై నిషేధం విధించాయి. మైదాలో ఆరోగ్యాన్ని దెబ్బతీసే Alloxan అనే విషపూరిత రసాయనం కూడా ఉంటుంది. మన ఆహారం జీర్ణం కావాలంటే, అందులో తప్పనిసరిగా పీచు పదార్థం ఉండాలి. కానీ మైదాలో పీచుపదార్థం లేదు, కాబట్టి ఇది త్వరగా జీర్ణం కాకుండా, పేగుల్లో పేరుకుపోతుంది. దీనివల్ల పేగుల్లో పుండ్లు పడే ప్రమాదం ఉంటుంది, అవి ముదిరితే క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తాయి. మైదా పిండిని గోడలకు పోస్టర్లు అంటించడంలో ఎక్కువగా ఉపయోగిస్తారు, ఎందుకంటే మైదాపిండి జిగురు గట్టిగా అంటుకునేలా చేస్తుంది. మైదాతో చేసిన వంటకాలు పేగులలో కూడా అలాగే అతుక్కుపోతాయి, దాంతో వాటిలో క్రిములు ఉత్పత్తి అవుతాయి, ఇన్ఫెక్షన్లను కలిగిస్తాయి.మైదాపిండి వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడవచ్చు. గుండె జబ్బుల వచ్చే అవకాశం కూడా ఉంది.



# గోరుపై తెల్లటి మచ్చ నిర్లక్ష్యం చేయకండి..!



మీరు అకస్మాత్తుగా మీ గోళ్ళపై తెల్లటి మచ్చ వస్తే, దానిని నిర్లక్ష్యం చేయవద్దు. ఇవి తీవ్రమైన అనారోగ్యం యొక్క లక్షణాలు కావచ్చు. సరైన ఆహారం , క్రమమైన సంరక్షణతో దీనిని నివారించవచ్చు. వాస్తవానికి, గోళ్ళ ద్వారా ఆరోగ్యాన్ని సులభంగా నిర్ణయించవచ్చు. ల్యుకోనిచియా కూడా వేలుగోళ్లు , గోళ్ళపై తెల్లటి గుర్తులను కలిగిస్తుంది. గోళ్లు తెల్లగా మారితే వెంటనే అప్రమత్తంగా ఉండాలి. కారణాన్ని తెలుసుకుని సరైన చికిత్స పొందండి' అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 1. నెయిల్ ఆర్ట్స్ యొక్క దుష్ప్రభావాలు: గోళ్ల అందాన్ని పెంపొందించడానికి వివిధ రకాల క్రీమ్‌లు లేదా పదునైన ఉపకరణాలు ఉపయోగించబడతాయి, ఇవి గోళ్లకు హాని కలిగించవచ్చు , తెల్లటి మచ్చలు కనిపించవచ్చు, ఇది గోళ్లకు పదేపదే దెబ్బతింటుంది. దీనివల్ల గోళ్లు పగలడం, పొట్టు రాలిపోవడం, బలహీనంగా మారడం జరుగుతుంది. 2. ఫంగల్ ఇన్ఫెక్షన్ కారణంగా తెల్లటి గోర్లు: తెల్లటి గోర్లు ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. పర్యావరణం నుండి సూక్ష్మజీవులు గోర్లు లేదా చుట్టుపక్కల చర్మంలో చిన్న పగుళ్లలోకి ప్రవేశించినప్పుడు, ఫంగల్ ఇన్ఫెక్షన్ ప్రమాదం ఉంది. దీని కారణంగా, గోర్లు విచ్ఛిన్నం, చిక్కగా, వాటి రంగు పసుపు, గోధుమ లేదా తెలుపు అవుతుంది. 3. ఖనిజాల లోపం: కొంతమంది నిపుణులు తెలుపు గోర్లు కాల్షియం , జింక్ వంటి ఖనిజాల లోపానికి సంకేతం అని నమ్ముతారు. నెయిల్ ప్లేట్లు నిర్దిష్ట మొత్తంలో అనేక రకాల పోషకాలతో తయారు చేయబడ్డాయి. వీటి లోపం వల్ల గోళ్లు తెల్లగా మారుతాయి. 4. ఔషధాల సైడ్ ఎఫెక్ట్: కొన్ని మందులు గోర్లు తెల్లగా మారడానికి కారణమవుతాయి. దీని కారణంగా, గోళ్ళపై తెల్లటి గీతలు కనిపిస్తాయి. ఈ మందులు నెయిల్ నెయిల్ ఎదుగుదల, సన్నబడటం , పెళుసుగా మారడం వంటి సమస్యలను కలిగిస్తాయి. వీటిలో కీమోథెరపీ, రెటినోయిడ్స్, సల్ఫోనామైడ్స్ , క్లోక్సాసిలిన్ వంటి అనేక క్యాన్సర్ మందులు ఉన్నాయి.


# షుగర్ వ్యాధిగ్రస్తులు దానిమ్మ పండు తింటే ఏం జరుగుతుంది?

దానిమ్మ పండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు లాభాలు ఉన్నాయి అన్న సంగతి మన అందరికీ తెలిసిందే. వీటిని చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు వచ్చి ఒక్కరు ఇష్టపడి తింటూ ఉంటారు. కొందరు వీటిని నేరుగా తింటే మరికొందరు జ్యూస్ చేసుకుని తాగుతూ ఉంటారు. అయితే దానిమ్మ పండు ను తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల లాభాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సైతం చెబుతున్నారు. ఇకపోతే చాలామంది సుగర్ వ్యాధిగ్రస్తులు దానిమ్మ పండు తినవచ్చా తినకూడదా? ఒకవేళ తింటే ఏం జరుగుతుంది ఎక్కువగా తింటే ఏమైనా అవుతుందా అన్న సందేహాలు వస్తూ ఉంటాయి. దానిమ్మలో సహజంగా పోషకాలు పుష్కలంగా ఉన్నాయి, ఇది మొత్తం ఆరోగ్యం, జీవక్రియ, రోగనిరోధక శక్తి మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మీ రోజువారీ ఆహారంలో దానిమ్మ పండును చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ పండులో రక్తం గడ్డ కట్టడానికి ఎముకలు ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడే విటమిన్ కె ఉంటుందట. ఈరోజు వారి ఆహారంలో దానం మనం చేర్చుకోవడం వల్ల అనేక రకాల ప్రయోజనాలను పొందవచ్చు అని చెబుతున్నారు. దానిమ్మ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి. అవి రక్తంలో చక్కెర స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయి. తక్కువ GI ఆహారాలు సాధారణంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచివి ఎందుకంటే అవి రక్తంలో గ్లూకోజ్ నెమ్మదిగా పెరగడానికి కారణమవుతాయట. దానిమ్మ పండులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా పాలీ ఫెనాల్స్, మంటను తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండవచ్చని చెబుతున్నారు. ఫైబర్ కంటెంట్ దానిమ్మ డైటరీ ఫైబర్ యొక్క మంచి మూలం, ఇది చక్కెర శోషణను మందగించడం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దానిమ్మ పండులో విటమిన్ సి, కె పొటాషియం వంటి అవసరమైన విటమిన్లు ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి.



# విలన్‌గా గోపీచంద్ కన్‌ఫర్మ్!

కథానాయకులు ప్రభాస్ గోపీచంద్‌ల స్నేహబంధం గురించి అందరికి తెలిసిందే. ముఖ్యంగా గోపీచంద్‌కు ఆయన కెరీర్‌కు ప్రభాస్ ఎప్పుడు తన వంతు సహకారం అందిస్తుంటాడు. ప్రస్తుతం గోపీచంద్ విశ్వం అనే సినిమాలో నటించాడు. కావ్యథాపర్  హీరోయిన్‌గా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. పీపుల్స్‌మీడియా ఫ్యాకర్టీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌లో పాల్గొన్న గోపీచంద్‌కు.. 'మళ్లీ మీరు విలన్‌గా నటించే అవకాశం వుందా?' అని అడిగితే.. హీరోగా చాలా కంఫర్ట్‌గా వున్నానని ఇప్పట్లో అలాంటి వుద్దేశం లేదని చెప్పాడు, అయితే 'ఒకవేళ మీ స్నేహితుడు ప్రభాస్ సినిమాలో పవర్‌ఫుల్ విలన్ పాత్ర వస్తే చేస్తారా' అన్నప్పుడు మాత్రం తప్పకుండా చేస్తాను. అలాంటి కథ కోసం మేమిద్దరం ఎదురుచూస్తున్నాం అని సమాధానమిచ్చాడు గోపీచంద్. కాగా ప్రస్తుతం ప్రభాస్ రాజాసాబ్‌తో పాటు హను రాఘవపూడి చిత్రంలో ఫౌజీ అనే వర్కింగ్ టైటల్‌తో రూపొందుతున్న ఓ చిత్రంలో నటిస్తున్నాడు. ఇటీవల ఈ చిత్రం ఓ షెడ్యూల్‌ను కూడా పూర్తిచేసుకుంది. ఈ చిత్రంలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడిగా కనిపిస్తాడు. అయితే ఈ చిత్రంలో ఓ నెగెటివ్ రోల్‌కు గోపీచంద్‌ను అనుకున్నాడట దర్శకుడు. ఇటీవల గోపీచంద్‌కు హను రాఘవపూడి ఆ కథను కూడా నెరేషన్ ఇచ్చేశాడట. అయితే ఇంకా గోపీ నుంచి పూర్తి గ్రీన్‌సిగ్నల్ రాలేదని తెలిసింది. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నని, రవిశంకర్ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంతకు ముందు గోపీచంద్ తేజ దర్శకత్వంలో తెరకెక్కిన జయం, నిజం సినిమాలతో పాటు ప్రభాస్ హీరోగా తెరకెక్కిన వర్షం చిత్రాల్లో కూడా ప్రతినాయకుడిగా కనిపించిన సంగతి తెలిసిందే.



# 'మహాకాళి'.. ప్రశాంత్ వర్మ ఏం ప్లాన్ చేశావ్ పో!

'హనుమాన్'తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ  తన సినిమాటిక్ యూనివర్స్‌లో వరుస చిత్రాలు వస్తాయని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ క్రమంలో జై హనుమాన్ రూపొందుతున్నట్లు ప్రకటించి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచారు. ఈ నేపథ్యంలో ఈ యూనివర్స్‌లో తానొక్కడినే కాకుండా ఇతరుల దర్శకుకత్వం లోనూ సినిమాలు వస్తాయని తెలిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఈ యూనివర్స్‌లో మూడో చిత్రంగా ఫస్ట్ ఇండియన్ ఉమెన్ సూపర్ హీరో చిత్రం మహాకాళి రాబోతున్నట్లు తాజాగా ఈ రోజు(గురువారం) అధికారికంగా ప్రకటించి సినిమా ఎనౌన్స్‌మెంట్ గ్లిమ్స్ విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ కథ, స్క్రీన్ ప్లే అందించిన ఈ మూవీకి పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తుండగా %=ఖ% దుగ్గల్ సమర్పణలో %=ఖణ% స్టూడియోస్ బ్యానర్‌పై రివాజ్ రమేష్ దుగ్గల్  నిర్మాణ రంగంలోకి అడుగుపెడుతోంది. ఈ సినిమాను పాన్ ఇండియాగా ఐమాక్స్ 3డీలో విడుదల చేయనున్నారు.


బెంగాల్ నేపథ్యంలో ఆధ్యాత్మిక మరియు పౌరాణిక అంశాలను మిళితం చేస్తూ అద్భుతమైన విజువల్స్, ఎమోషనల్ గ్రిప్పింగ్ కథనంతో ఈ 'మహాకాళి' అనే సినిమాను తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. ఇది భారతదేశం నుంచి వస్తున్న మొదటి మహిళా సూపర్ హీరో చిత్రం, విశ్వంలోనే అత్యంత క్రూరమైన సూపర్ హీరో చిత్రంగా మేకర్స్ అభివర్ణించారు. తజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ఒక అమ్మాయి తన తలను పులికి తాకించి ఉండడం బ్యాగ్రౌండ్‌లో విలేజ్ సెటప్ ఉండి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.




# పెళ్లిపీటలెక్కనున్న నారా రోహిత్?




టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపును సొంతం చేసుకున్న హీరోలలో నారా రోహిత్ ఒకరు కాగా ప్రేక్షకుల్లో నారా రోహిత్ కు ఊహించని స్థాయిలో గుర్తింపుతో పాటు ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంది. ఈ మధ్య కాలంలో సరైన సక్సెస్ లేని నారా రోహిత్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా నిశ్చితార్థ వేడుక జరగనుందని తెలుస్తోంది. చంద్రబాబు భార్య భువనేశ్వరి ఈ సంబంధాన్ని కుదిర్చారని సమాచారం. నిశ్చితార్థ కార్యక్రమానికి అటు నారా కుటుంబ సభ్యులతో పాటు నందమూరి కుటుంబ సభ్యులు సైతం హాజరు కానున్నారని తెలుస్తోంది. కుటుంబ పరిస్థితులు, ఇతర కారణాల వల్ల ఇంతకాలం పెళ్లికి దూరంగా ఉన్న నారా రోహిత్ ఎట్టకేలకు పెళ్లి దిశగా అడుగులు వేస్తుండటం సోషల్ మీడియా వేదికగా హాట్ టాపిక్ అవుతోంది. నారా రోహిత్పెళ్లి తేదీ, వధువు వివరాలు త్వరలో వెల్లడయ్యే ఛాన్స్ అయితే ఉంది. హైదరాబాద్ లోనే నిశ్చితార్థ వేడుక జరగనుండగా ఈ వేడుకకు ఎవరెవరు హాజరవుతారో చూడాల్సి ఉంది. నారా రోహిత్పెళ్లి వేడుకకు సంబంధించిన వార్త అటు నారా, ఇటు నందమూరి కుటుంబ సభ్యులకు ఎంతో ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని చెప్పడంలో సందేహం అవసరం లేదు. రోహిత్ తో కలిసి ఒక సినిమాలో నటించిన అమ్మాయే పెళ్లికూతురు అని ప్రచారం జరుగుతోంది. అయితే అధికారికంగా వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. నారా రోహిత్ ప్రస్తుతం సుందరకాండ అనే సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాతో నారా రోహిత్ కచ్చితంగా సక్సెస్ అందుకుంటారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. నారా రోహిత్ ప్రస్తుతం తన సినిమాలకు పరిమితంగానే పారితోషికం అందుకుంటున్న సంగతి తెలిసిందే. నారా రోహిత్ త్వరలో అధికారికంగా ఈ వివరాలను వెల్లడించే అవకాశాలు అయితే ఉన్నాయని చెప్పవచ్చు.



# సూపర్ స్టైలిష్‌గా అజిత్ కుమార్

## ట్రెండింగ్‌లో గుడ్ బ్యాడ్ అగ్లీ వర్కింగ్ స్టిల్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్  బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి గుడ్ బ్యాడ్ అగ్లీ అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి అజిత్ కుమార్ ఖైదీ గెటప్‌లో స్టైలిష్‌గా ఛీర్ అప్ మూడ్‌లో బ్యాక్‌డ్రాప్‌లో గన్స్ రౌండప్ చేసిన పోస్టర్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. కాగా ఈ మూవీ లొకేషన్ స్టిల్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. వైట్ అండ్ వైట్ సూట్‌లో స్టైలిష్ గాగుల్స్‌తో ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న స్టిల్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో సూపర్ స్టైలిష్ టాలీవుడ్ యాక్టర్ సునీల్  కీలక పాత్రలో నటిస్తున్నాడు. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా ఉన్నాయి. వీరమ్ తర్వాత అజిత్‌కుమార్–డీఎస్పీ కాంబోలో వస్తున్న మరో సినిమా ఇది. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఈ సారి తల అజిత్ కుమార్ యాక్షన్ ప్యాక్‌డ్ రోల్‌లో కనిపించబోతున్నాడని చెప్పకనే చెబుతోంది.



# 'గేమ్ చేంజర్' సంక్రాంతికి వచ్చినా సమస్యే?

%2025 సంక్రాంతికి వచ్చే సినిమాల విషయంలో ప్రస్తుతం సందిగ్ధత నెలకొంది. మరీ ముఖ్యంగా సినిమా ప్రారంభం రోజే విడుదల తేదీని ప్రకటించిన మెగాస్టార్ చిరంజీవి, వశిష్ఠల 'విశ్వంభర'  చిత్రం వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. అంతేకాదు, 'విశ్వంభర' స్లాట్‌ని మెగాస్టార్, తన తనయుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'గేమ్ చేంజర్' చిత్రానికి ఇవ్వబోతున్నట్లుగా టాక్ మొదలైంది. రామ్ చరణ్ నటించిన 'గేమ్ చేంజర్'  చిత్రం వాయిదాల మీద వాయిదాలు పడుతూ.. ఎట్టకేలకు క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో విడుదల ఉంటుందనేలా మేకర్స్ నుంచి క్లారిటీ వచ్చింది. అయితే డిసెంబర్ అని చెప్పారు కానీ.. డేట్ విషయంలో మాత్రం మేకర్స్ కూడా క్లారిటీ ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో 'గేమ్ చేంజర్' చిత్రం 'విశ్వంభర' స్లాట్ తీసుకుని సంక్రాంతి బరికి దిగే అవకాశం అయితే లేకపోలేదు. అదే నిజమైతే అప్పుడు మరో సమస్య కూడా ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. అదేంటంటే..

**సంక్రాంతికి 'గేమ్ చేంజర్' వస్తే సమస్య ఏమిటంటే..**

'విశ్వంభర' స్లాట్‌లో రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' రావడం దాదాపు కన్ఫర్మ్ అనేలా వార్తలు వినబడుతోన్న తరుణంలో.. నిజంగా 'గేమ్ చేంజర్' సంక్రాంతి బరిలో దిగితే.. మరో చిత్రం వాయిదా పడక తప్పదు. ఆ సినిమా మరేదో కాదు.. వెంకీ, అనిల్ రావిపూడి, దిల్ రాజు కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న చిత్రం. నిర్మాత దిల్ రాజు (%ణఆశ్రీ ఘుయబ%)కు ఉన్న సంక్రాంతి సెంటిమెంట్ ప్రకారం.. రాబోయే సంక్రాంతికి ప్రస్తుతం వెంకీతో చేస్తున్న సినిమా రిలీజ్ ఉంటుందని అధికారికంగా ప్రకటించారు. రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' చిత్రానికి కూడా దిల్ రాజే నిర్మాత. ఒకే నిర్మాతకి చెందిన రెండు సినిమాలు సంక్రాంతి సీజన్‌లో విడుదలవడం అనేది సాధ్యంకాని విషయం. ఎందుకంటే, సంక్రాంతి టైమ్‌లో థియేటర్ల కోసం ఎటువంటి రచ్చలు జరుగుతున్నాయో.. గత కొన్ని సంక్రాంతి సీజన్‌ల నుండి చూస్తూనే ఉన్నాం. అలాంటి రచ్చ జరిగినప్పుడల్లా.. దిల్ రాజే ముందుండి సమస్యను పరిష్కరిస్తూ.. అన్ని సినిమాలకు న్యాయం జరిగేలా చూస్తుంటారు. మరిప్పుడు ఆయన సినిమాలతోనే సమస్య వస్తే.. ఎలా పరిష్కరిస్తారు? తన సినిమాతో తనే పోటీ పడటానికి దిల్ రాజు అస్సలు ఒప్పుకోరు. అలాంటప్పుడు తన సెంటిమెంట్ పక్కన పెట్టకుండా.. ఈ రెండు సినిమాలలో ఒక సినిమాని పక్కన పెట్టాల్సి ఉంటుంది. అప్పుడే సినిమా సంక్రాంతి బరిలో ఉంటుంది?

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794